## స్వతంత్ర భారత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి




2లో...


# కరీంనగర్ వార్త



ఆదివారం 07, ఆగస్టు 2022 | 16 పేజీలు




# రెవెన్యూ శాఖలో అయోమయం

- ఇబ్బంది పడుతున్న తహశీల్దార్లు
- ప్రభుత్వానికి ప్రజలకు వారదులు వీఆర్వోలు
- క్షేత్ర స్థాయి సమాచారం అందక పరిష్కారం కాని అనేక సమస్యలు
- రెవెన్యూ శాఖలో అనేక ఖాళీలు
- పెండింగ్‌లో పలు పైళ్లు, ధృవపత్రాలు
- వీఆర్ఏల సమ్మెతో గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** గ్రామంలో ప్రభుత్వానికి, ప్రజలకు రెవెన్యూ శాఖకు క్షేత్రస్థాయి సమాచారం కావాలంటే వీఆర్వో, వీఆర్ఏ లే సేకరించి గ్రామాలలో పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుండేవారు. కాగా క్షేత్రాస్థాయి సమాచారం పై అధారపడి తహశీల్దారులు గ్రామాల్లో భూమి, ఇంటి సర్వేలు, ధృవపత్రాల జారీకై సమాచారం, తదితర అనేక సమాచారాన్ని సేకరించి తహశీల్దార్లకు చేరవేస్తేనే సమస్యలను పరిష్కరిస్తూ ఏలాంటి వివాదాలు లేకుండానే గ్రామాలలో పనులు పూర్తి అవుతున్నాయి. నేడు తహశీల్దార్లకు గ్రామాల్లో సమాచారం అందక, సమస్యలు పరిష్కారం కాక, పెండింగ్‌లోనే భూసమస్యలు, ధృవపత్రాలు ఉండడంతో అయా మండలాల తహశీల్దారులు పనిబత్తిడికి గురై ఇబ్బంది పడుతున్నారు. రెవెన్యూ శాఖలో గ్రామ స్థాయిలో గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ), గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్వో) లు విధులు నిర్వహిస్తూ క్షేత్రస్థాయి సమాచారం మండలాల తహశీల్దారులకు చేరవేడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈనేపథ్యంలో జగిత్యాల జిల్లాలో 18 మండలాలు ఉండగా, జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల డివిజన్ కేంద్రాలుగా ఉన్నాయి. అంతేకాక రెవెన్యూ శాఖలో వీఆర్వోలు జగిత్యాల జిల్లాలో 189 మంది ఉండగా వారు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారదిగా ఉంటూ 54 పనులు చేస్తుంటారు.

2లో...



# కరీంనగర్‌కు మెడికల్ కాలేజీ

- పరిపాలన అనుమతులు జారీ చేసిన ప్రభుత్వం
- 150 కోట్లతో 100 సీట్లతో తరగతుల నిర్వహణ
- కరీంనగర్ జనరల్ హాస్పిటల్ బోధనాస్పత్రిగా అప్‌గ్రేడ్
- జీవో కాపీని అందుకున్న మంత్రి గంగుల

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ఎట్టకేలకు కరీంనగర్‌కు మెడికల్ కాలేజీ హామీ నెరవేరింది. 150 కోట్లతో కరీంనగర్ మెడికల్ కళాశాలలో 100 సీట్లతో తరగతులు నిర్వహించేలా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాసుపత్రిని బోధనాసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారు. మెడికల్ కాలేజీకి అటాచ్ చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది.

2వపేజీలో...

ఎస్ఐ ప్రిలిమినరీ

## రాత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

16లో..




# అగ్రాస్ బండ్లతో పరేషాన్

(ఫైల్ ఫోటో)



- వేలం వేసి చేతులు దులుపుకుంటున్న కంపెనీలు
- తిప్పలు పడుతున్న కొనుగోలుదారులు
- నిబంధనలు పాటించని వైనం

2లో..

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** సామాన్యుడు ఫైనాన్స్ ద్వారా కొనుగోలు చేసిన వాహనాలు ఆర్థిక పరిస్థితుల వల్ల కిస్తీలు చెల్లించకపోతే.. ఆయా కంపెనీలు సీజ్ చేసి వేలంలో తక్కువ ధరకే విక్రయిస్తారు. దీంతో తక్కువ ధరకే వాహనాలు వస్తున్నాయని కొనుగోలు చేస్తారు.. అసలు సమస్యలు ఇక్కడే ప్రారంభమవుతున్నాయి.

# రెవెన్యూ శాఖలో అయోమయం

మొదటి పేజీ తరువాయి

అందులో భూములకు సంబందించిన సమాచారం, రేషన్ కార్డుల విచారణ, ఓటరు కార్డుల విచారణ,ఇంటింటి సర్వేలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జణన, మరణ ధృవీకణ పత్రాలు, నివాస, అదాయం, కులం ధృవీకరణ పత్రాలు జారిచేయడంలో ప్రథమ విచారణ వీఆర్‌వోలు చేసి నిర్ధారిస్తేనే అపత్రాలు జారి చేసే అవకాశాలు ఉంటాయి, అంతే కాకండా ప్రకృతి వైపరిత్యాలు అతివృష్టి, అనావృష్టి సంబవించినపుడు, సర్వేలు చేయడం, వ్యవసాయ,అటవి శాఖతో పాటు అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను వీఆర్‌వోలను రెవెన్యూ శాఖ వినియోగించుకోని క్షేత్ర స్థాయిలో సమాచారం వీరి వద్ద నుండి తీసుకోని ఆయా మండలాల తహశీల్దారులు సమస్యలు, పనులు వీరితోనే పూర్తిచేస్తుంటారు. తహశీల్దారులు గ్రామాలలో ఏసమస్య వచ్చిన వీఆర్‌వోల సహయ సహకారలు తీసుకోని ముందుకు వెల్లి పనులు పూర్తి చేస్తుండేవారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం వీఆర్‌వోలను తోలగించగా వారు అనధికారికంగా రెవెన్యూ శాఖలో ఇప్పటి వరకు విదులు నిర్వహించరు. కాని ప్రభుత్వం ఈ నెల 1 తేది నుండి వీఆర్‌వోలను ఇతర శాఖలకు మార్చడంతో వారికి ఇష్టం లేకపోయిన చేసేది లేక జయిన్ అవుతున్నారు. అంతే కాకుండా గత 13 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా (వీఆర్‌ఏ)లు గ్రామ రెవెన్యూ సహయకులు సమ్మెచేస్తుండగా జగిత్యాల జిల్లాలో 771 మంది ఉన్నారు. కాగా వీరి ప్రదాన డిమాండ్‌లైనవి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఫేస్కేలు అమలు చేయాలని , 55 సంవత్సరాలు నిండిన అనంతరం వీరి వారసులకు ఉద్యోగం ఇవ్వలని, అర్హత కలిగాన ప్రతి ఒక్కరికి ప్రమోసన్ ఇవ్వాలని తదితర డిమాండ్‌తో సమ్మె చేస్తున్నారు. కాగా గతంలో అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసిఆర్ ఈ డింమాండ్‌లు అమలు చేస్తానని చేయక పోవడంతోనే సమ్మెచేస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వీఆర్‌ఏలు గ్రామాలలో 38 రకాల పనులు చేస్తుంటారు. వీరు గ్రామాలలో ప్రతి చిన్న సమాచారాన్ని సేకరించి వీఆర్‌వోలను చేరవేస్తుండేవారు దీంతో గ్రామాలలో సమస్యలపై ఏలాంటి అవకతవకలు జరుగకుండా పరిష్కారం కాగా తహశీల్దారులు ఏలాంటి పని ఒత్తిడికి గురి కాకుండా దరఖస్తు దారుల సమస్యలు పరిష్కారం అయ్యోటివి. కాగా కొన్ని గ్రామాలలో ఇప్పటి వరకు వీఆర్‌వోలు అనదికారికంగా పనులు చేస్తు తహశీల్దారులకు సహయ పడుతున్నారు. కాగా ప్రభుత్వం వీఆర్‌వోలను ఇతర శాఖలకు పంపించగా గ్రామాలలో భూమి సంబందించిన ధరఖస్తులు, ధృవపత్రాల జారి తదితర సమాచారం క్షేత్రస్థాయి అందకా, వీఆర్‌ఏ లు గత 13 రోజుల నుండి సమ్మెలో పాల్గొనడంతో తహశీల్దారు లకు గ్రామాల నుండి పూర్తి స్తాయిలో క్షేత్రస్థాయి సమాచారం అందక పోవడంతో పని భారం పేరిగి మనస్థాపానికి గురై మదన పడుతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం గుర్తించి ఎప్పటి లాగే వీఆర్‌వో లను రెవెన్యూ శాఖలో ఉంచితే, గ్రామాలలోని క్షేత్రాస్థాయి సమాచారం అందుతుందని, లేని పక్షంలో రెవెన్యూ శాఖలో ఉద్యోగ ఖాళీలను పూర్తి స్థాయిలో వెంటనే భర్తిచేయాలని, త్వరగా వీఆర్‌ఏ ల సమస్యలు పరిష్కరించాలని, ప్రజలకు రెవెన్యూ శాఖ నుండి ఏలాంటి సమస్యలు ఎదురు కాకుండా, భాదితుల సమస్యలు త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని రెవెన్యూ శాఖలోని పలువురు ఉన్నతధికారులు కోరుతున్నారు.

# అర్రాస్ బండ్లతో పరేషాన్

మొదటి పేజీ తరువాయి

అసలు సమస్యలు ఇక్కడే ప్రారంభమవుతున్నాయి.. ఫైనాన్స్ కంపెనీలు నిబంధనలకు విరుద్దంగా విక్రయిస్తున్నాయి..

**విక్రయించడంతో సరి...:** ఆర్థిక పరిస్థితి బాగా లేక పలు కంపెనీలను ఆశ్రయించి లోన్ ద్వారా వాహనాలను కొనుగోలు చేస్తారు. ప్రతి నెల కిస్తీల రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ కిస్తీలు సకాలంలో చెల్లించకపోతే ఫైనాన్స్ ఇచ్చిన కంపెనీలు అట్టి వాహనాలను సీజ్ చేస్తారు. ఆ తర్వాత సంగతి మనకు తెలిసిందే.. బహిరంగ ప్రకటనలు చేస్తూ వేలం ద్వారా ఇతర సామాన్యులకు అంటగడతారు. అసలు సమస్య ఇక్కడే మొదలవుతుంది. రవాణా శాఖ నిబంధనల ప్రకారం ఫైనాన్స్ కంపెనీలు చేయకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తుంది. సీజ్ చేసిన వాహనం విక్రయించి మిగతా డబ్బులకు కోర్టును ఆశ్రయిస్తున్నాయి.

**నిబంధనలు ఎక్కడ?:** వాహనాన్ని సీజ్ చేసిన తర్వాత రవాణాశాఖ ద్వారా ఫ్రెష్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందాలి. ఈ సర్టిఫికెట్ జారీ చేయాలంటే సీజ్ చేసిన వాహనాన్ని రవాణాశాఖ అధికారుల ఆద్వర్యంలో తనిఖీ చేసి ఎన్ని కిస్తీలు చెల్లించకపోతే వాహనాన్ని సీజ్ చేశారు. గ్యారంటర్, కొనుగోలుదారుడికి నోటీసులు జారీ చేశారా విషయాన్ని తెలిపిన అనంతరం అన్ని సరిగా ఉంటే నిర్ణీత రుసుము ద్వారా సర్టిఫికెట్ జారీ చేస్తారు. అప్పుడు ఆయా కంపెనీలకు వేలం ద్వారా వాహనాలను అమ్ముకునే హక్కు ఉంటుంది.

**తిప్పలు పడుతున్న కొనుగోలుదారులు:** వేలంలో పాల్గొన్న కొనుగోలుదారుడు ఫైనాన్స్ కంపెనీలు అందజేసిన ఫామ్ 29, 30 తీసుకుని రవాణాశాఖ కార్యాలయానికి వెళితే తమ పేరున రిజిస్ట్రేషన్‌కు అధికారులు నో చెబుతున్నారు. నిబంధనల ప్రకారం వాహన యజమాని వచ్చి ఫోటో దిగి, వేలుముద్ర వేస్తే తప్ప పేరు మార్పిడి కాదు. ఫైనాన్స్ కంపెనీలు నిబంధనలు పాటించకపోవడం కొనుగోలుదారుకు శాపంగా మారింది. కంపెనీలు ఫామ్ 29, 30 ఇచ్చామని కొనుగోలుదారులను బెదరగొడితే, ఓనర్ వస్తే తప్ప రిజిస్ట్రేషన్ కాదని రవాణాశాఖ అధికారులంటున్నారు. ఇక చేసేదేమీ లేక రవాణాశాఖ ఏజెంట్లను ఆశ్రయించి రూపాయలు దారపోసి పనులు చేయించుకోవాల్సి న దుస్థితి ఏర్పడింది.

### తక్కువ ధరే అని కొన్నా: శ్రీధర్, కరీంనగర్

తక్కువ ధరకు వస్తుందని టీవీఎస్ ఫైనాన్స్ ద్వారా ఓ వాహనాన్ని కొనుగోలు చేశాను. కంపెనీ ఇచ్చిన పేపర్లతో ఆర్టీఏ ఆఫీస్‌కు వెళితే ఓనర్‌ను తీసుకు రమ్మని చెప్పారు. చేసేదేమీ లేక బండి రిజిస్టర్ ఓనర్‌కు 5 వేలు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్నా.

### మంచి మోడల్.. తక్కువ ధర: శివ , కోతిరాంపూర్

2018 మోడల్ బుల్లెట్ మంచిగా ఉందని తీసుకున్నాను. తీరా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్‌కు పోతే ఓనర్ రావాలంటూ 6 నెలలు తిప్పారు. కంపెనీ వాళ్లు వేలంలో విక్రయించిన వాహనాలకు పేపర్లు అప్పుడే ఇచ్చాం కదా.. వందల వాహనాలు ఇస్తున్నాము.. వాళ్లు చేసుకోవడం లేదా అంటున్నారు.

# స్వతంత్ర భారత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

**- వేడుకల నిర్వహణపై వేర్వేరుగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సిఎస్ సోమేష్ కుమార్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పకడ్బందీగా స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను నిర్వహించాలని, స్వతంత్ర భారత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని వేడుకల నిర్వహణపై వేర్వేరుగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సిఎస్ సోమేష్ కుమార్, డిజిపి మహేందర్ రెడ్డి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంబంధిత అధికారులకు పిలుపునిచ్చారు. వజ్రోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పండగ వాతావరణంలో ఘనంగా వేడుకలను నిర్వహించాలని సిఎం కెసిఆర్





నిర్ణయించారని, ఆగస్టు 8 నుంచి ఈ నెల 22 వరకు వేడుకలు నిర్వహించేందుకు నిర్దేశిత కార్యక్రమం రూపొందించారని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, జడ్పి చైర్మన్ పుట్ట మధు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైజల, అధికారులు, మున్సిపల్ కమీషనర్‌లు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

**వజ్రోత్సవ వేడుకలకు విస్మృత స్థాయి ఏర్పాట్లు చేయాలి:** వజ్రోత్సవ వేడుకలకు విస్మృత స్థాయి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులకు సూచించారు. వజ్రోత్సవ వేడుకల నిర్వహణపై ఉన్నతాధికారులు, జిల్లా అధికారులతో కలెక్టర్ శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, స్థానిక సంస్థల కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అధికారులు, తదితరులు సమావేశంలో ఉన్నారు.

# కరీంనగర్‌కు మెడికల్ కాలేజీ

మొదటి పేజీ తరువాయి



మెడికల్ కాలేజీకి అటాచ్ చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. సదరు జీవో ప్రతిని ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా శనివారం ప్రగతిభవన్‌లో మంత్రి గంగుల కమలాకర్ అందుకున్నారు. ఈ సంధర్బంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావులకు గంగుల ధన్యవాదాలు తెలిపారు. ఈ సంధర్బంగా ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆశయ సాధన దిశగా వైద్య ఆరోగ్యశాఖ మరో అడుగు వేసిందని మంత్రి గంగుల తెలిపారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు కరీంనగర్ మెడికల్ కాలేజీ ఏర్పాటు, అనుబంధ దవాఖానల అప్ గ్రేడేషన్‌కు పరిపాలన అనుమతులు జారీ చేసిందని తెలిపారు. ఈ మేరకు శనివారం వైద్యారోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు.

## అద్యాపకుడిగా ఎంతో మందికి మార్గనిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి ప్రొ.జయశంకర్ సార్: జిల్లా కలెక్టర్ రవి

**జగిత్యాల బ్యూరో ప్రబాతవార్త;** అద్యాపకుడిగా ఎంతో మందికి మార్గనిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి ప్రొ.జయశంకర్ సార్ అని జిల్లా కలెక్టర్ రవి పేర్కొన్నారు. శనివారం కలెక ్టరేట్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా అదనపు కలెక్టర్లు బిఎస్ లత,అరుణ శ్రీ,లతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొ.జయశంకర్ సార్ వృత్తి పట్ల నిబద్దత చూపేవారని,వీరు చూపిన మార్గం,ఉద్యమ పాఠాలు,చైతన్యం యావత్తు తెలంగాణ సమాజం గుండెల్లో చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,అరుణ శ్రీ,సూపరిడెంట్‌లు, కలెక ్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా ప్రొ.జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**జగిత్యాల బ్యూరో ప్రబాతవార్త**

ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ రూపేష్ ఐపిఎస్ ప్రొ.జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అదనపు ఎసీ ్ప మాట్లాడుతూ తెలంగాణ భావజాల వ్యాపి ్త కోసం తన జీవితాన్ని అంకితం చేసి రాష్ట్ర సాధనకు మార్గం సుగుమం చేసిన మహనీయుడు,తెలంగాణ స్పూర్తి ప్రదాత అని అన్నారు.ఆయన జీవితం అందరికి స్పూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎవో అమర్నాథ్,ఆర్ఐ లు వామన మూర్తి, నవీన్,సిసిఎస్, ఐటీకోర్ ఇన్స్పెక్టర్ లు కిరణ్,సరిలాల్,డిపివో కార్యాలయ సిబ్బంది,ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర సాధన కోసం ఉద్యమ చైతన్యాన్ని రగలించిన వ్యక్తి జయశంకర్

**- జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:** ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమ చైతన్యాన్ని రగలించిన సిద్ధాంత కర్త, ఉద్యమ స్పూర్తిప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి జయశంకర్ అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు రమాదేవి, సూర్యనారాయణ, సన్యాసయ్య, కొమురయ్య, వెంకట రమణ ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పాదయాత్రను విజయవంతం చేయండి

**- ఈనెల 9నుండి 15వరకు పాదయాత్ర**

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్**

మంథని - ప్రభాతవార్త



భారతదేశానికి స్వాతంత్ర్యవచ్చి 75సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నాటి నుండి నేటివరకు కాంగ్రెస్ పార్టీ ప్రదానమంత్రులు, ముఖ్యమంత్రులు దేశానికి చేసిన సేవలను అభివృద్ధి పనులను గ్రామగ్రామాన వివరించటానికి ఈనెల 9నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9 నుండి మంథని మండలం దుబ్బపల్లిలో ప్రారంభమైయే య ఈ పాదయాత్ర 15వ తేదీ పెద్దపల్లికి చేరుకుని ముగుస్తుందని ఆయన తెలిపారు. ఈ పాదయాత్రలో ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పాల్గొం టారని ఆయన తెలిపారు. ఈ పాదయాత్రలో భాగంగా దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి స్వాతం త్ర్యం తీసుకరావటంతో కాంగ్రెస్ పార్టీ పాత్ర గురించి ప్రజలకు వివరించటం జరుగు తుంద న్నారు. అదేవిధంగా ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేస్తున్న మోసాలపైన ధరల పెరుగు దలపైన, నిత్యవసర నిరసిస్తూ ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ధీమాను ఇస్తు పాదయాత్రను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పాదయాత్రను మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని దీనికోసం గ్రామాల వారిగా కా ంగ్రెస్ నాయకులు కృషిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, పట్టణ అద్యక్షుడు పోలు శివ, జంజర్ల శేఖర్, కౌన్సిలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, డిసిసి మహిళా కార్యదర్శి అయేషా ఫాతిమా, యూత్‌కాంగ్రెస్ అద్యక్షుడు ఎరుకల ప్రవీణ్, తోకల మల్లేశ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

మంథని - ప్రభాతవార్త



తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంథని మున్సిపల్ పరిధిలోని కూచ్‌రాజ్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కే ంద్రంలో శనివారం ఘనంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ చిన్నిపిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు పౌష్టికాహారం, బాలామృతం,పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, స్థానిక కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, టిఆర్ఎస్ నాయకులు నక్క శంకర్, అంబటి నర్సింగ్, దండు రమేశ్, సాయికృష్ణ, పట్టణ టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బుద్దార్థి రాణి, అంగన్‌వాడీ వర్కర్ శోభారాణి, ఆయా అంబటి విజయ, ఆశా వర్కర్ లక్ష్మితో పాటు తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొ.జయశంకర్ చారి జయంతి వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



తెలంగాణ నిరంతర పోరాట వీరుడు, స్వర్గీయ ప్రొ.జయశంకర్ చారి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ శనివారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని స్వర్ణకార సంఘం భవనంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి సంఘ అధ్యక్షుడు నాంపల్లి సింహా ద్రి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు జయశంకర్‌చారి చేసిన సేవలను గుర్తుకు చేశారు.ఆయా కార్యక్రమాల్లో వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, ఎఎంసి వైస్‌చైర్మెన్ సుధాకర్‌గౌడ్, మార్గం గంగాధర్, మున్సిపల్ సిబ్బంది, స్వర్ణకార సంఘ సభ్యులు రామోజీ ప్రవీణ్, శ్రీరాం ప్రసాద్, నాంపల్లి శ్రీనివాస్, నాంపల్లి రాజేంధర్, వంగ మహేష్, శ్రీనివాస్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే జరిమానా విధించబడును

**-మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య ఆదేశాల మేరకు పట్టణంలోని పలుషాపులపై దాడులు నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్స్, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ ప్లేట్లు శనివారం మున్సిపల్ సిబ్బంది స్వాధీనం చేసుకుని రూ.8వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ 125మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడినచో జరిమానా విధించబడునని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్‌గాని, ప్లేట్లు గాని గ్లాసులు గాని వాడినచో రూ.5వేల నుండి 50వేల వరకు జరిమానా విధించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్స్పెక్టర్ మహేశ్వర్‌రెడ్డి, ముజిబ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ధర్మేంధర్, పున్నంనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని రచ్చపల్లి గ్రామానికి చెందిన కెక్కెర్ల రాజయ్యకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శనివారం రచ్చపల్లి సర్పంచ్ కనవేన శ్రీనివాస్ అతని కుమారునికి అందజేశారు. ఆనారోగ్య కారణంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కెక్కెర్ల రాజయ్య మరణించగా ఆసుపత్రి బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధి కోసం జడ్పీ చైర్మన్ పుట్ట మదు ద్వార సిఎంఆర్‌ఎఫ్‌కు ధరఖాస్తు చేసుకోగా మంజూరైన రరూ. 56,000 చెక్కును మృతుడు రాజయ్య కుమారుడు కెక్కెర్ల సాయితేజకు జడ్పీ చైర్మన్ ఆదేశాల మేరకు అందించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రం సదానందం, వార్డు సభ్యులు సల్పాల లావణ్య, కొల్లూరి బాగ్య, వడ్లకొండ సునిత, టిఆర్ఎస్ నాయకులు లింగయ్య,వంకుడోత్ తిరుపతి, కెక్కెర్ల సాయి, కనవేన గోపి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

మెట్‌పల్లి రూరల్ / మల్లాపూర్ - ప్రభాతవార్త :



తల్లిపాల వారోత్సవం సందర్భంగా మెట్‌పల్లి పట్టణ, మండల అంగన్‌వాడీ టీచర్లు మెట్‌పల్లి మండల సమావేశ మందిరం నుండి ర్యాలీగా బయలుదేరి డబ్బాపాలు వద్దు తల్లి పాలు ముద్దు అని నినాదాలతో శనివారం ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఎంపిపి మారు సాయిరెడ్డి మాట్లాడుతూ తల్లిపాలు శ్రేష్టమైనవని పిల్లలకు తల్లిపాలే మంచి పౌష్టిక ఆహారమని ప్రతి ఇచ్చి వారికి పౌష్టిక ఆహారాన్ని అందించి పౌష్టిక వంతులుగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌సువర్ణ, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, భాగ్యలక్ష్మి, సుమలత, వనజ, స్రవంతి ,బాగ్యలక్ష్మి, సుమలత, మంగ, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

మండలంలోని కుస్తాపూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ సరికెల లక్ష్మిమహిపాల్ మాట్లాడుతూ తల్లి పాల గురించి, వాటి ఆవశ్యకత గురించి వివరించారు. బిడ్డకు తల్లిపాలు టీకా లాంటిదని పిల్లలకు బాల్యదశలో తప్పనిసరిగా తల్లిపాలే పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయిప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వర్ణకారసంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమికను పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని శనివారం మంథని పట్టణంలో పలు సంఘాలు ఘనంగా నివాళులు ఆర్పించాయి. పట్టణంలోని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్వర్ణకార భవన్‌లో నిర్వహించిన జయశంకర్ జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ తెలంగాణ సాధనకోసం చేసిన పోరాటం ఆయన ఆశయాలను వివరించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు గుండోజు ప్రవీణ్‌కుమార్, ప్రధానకార్యదర్శి సిరికొండ నాగన్న, వోపా నాయకుడు తంగళ్లపల్లి మదూకర్, పూసాల బాలాజీ, వంగల తిరుమలేశ్, విజయ్‌కుమార్, కొముర్జోఉ వేణు, రామూర్తి, నగేశ్, మూగల సత్యనారాయణ, సాయితో పాటు పలువురు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారించాలని విఆర్ఎల నిరసన

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



సమస్యలు పరిష్కారించాలని కోరుతూ విఆర్ఎ ఐక్య వేదిక పిలుపు మేరకు మెట్‌పల్లి డివిజన్ మండలంలోని మెట్‌పల్లి, ఇ బ్రహీంపట్నం, మల్లాపూర్ మూడు మండలాల విఆర్ఎలు మెట్‌పల్లి డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గత 13రోజులుగా దీక్ష నిర్వహిస్తున్నారు. కాగా శనివారం ప్రొ.జయశంకర్ సార్ జయంతిని పురష్కరించుకుని చిత్రపటానికి విఆర్ఎలు పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయబద్ధమైన విఆర్ఎల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేసి వారి ప్రమోషన్లు కల్పించాలని, 55సం.లు నిండిన, పై బడిన వారి కుటుంబాలకు వారసత్వ ఉద్యోగాలు తకల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డివిజన్ జెఏసి గోరుమంతుల సుధాకర్, నాయకులు పుర్రె వినోద్, రఫీ, గంగాధర్, కైలాష్, రాజేంధర్, రాజగంగారాం, రాజకిషన్, నవీన్, మూడు మండలాల విఆర్ఎలు పాల్గొన్నారు.

## ముర్రుపాలు తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

### - మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ

చొప్పదండి ప్రభాతవార్త:



పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ కస్తూరి, వైద్యాధికారి కీర్తన అన్నారు. ఈ మేరకు ఐసిడిఎస్ ఆద్వర్యంలో పట్టణంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు, సామూహిక సీమంతాల కార్యక్రమంలోవారు పాల్గొని మాట్లాడారు. ఆరు నెలలు కేవలం తల్లిపాలు త్రాగడం ఏడవ నెల నుండి అనుబందమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించాలని అన్నారు. ఐదు సంవత్సరాల వరకు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సాదారణ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు.ప్రభుత్వం కెసిఆర్ కిట్టు అందిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా గర్భిణి స్త్రీలకు పసుపు, కుంకుమ పూలునూతనవస్త్రాలను పూలను, పండ్లను అందజేసి శ్రీమంతాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, పోషణ్ అభియాన్ బృందం మౌనిక, సమత, అంగన్‌వాడి ఉపాధ్యాయులు సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలి : జీయం శ్రీనివాస్

రామగిరి-ప్రభాతవార్త



ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలని ఏపిఎ జీయం(ఆర్జీ3 ఇంచార్జీ జీయం) ఎన్‌వికె శ్రీనివాస్ శనివారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఇంచార్జీ, ఏపిఎ జీయం ఎన్‌వికె శ్రీనివాస్ సంబంధిత అధికారులతో సమావేశమైన ఆయన ఆగస్టు15 రోజు నిర్వహించే వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనతరం ఆయన మాట్లాడుతూ అన్ని గనులపై, డిపార్ట్మెంట్‌లపై కార్యలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జీయం కార్యలయంలో అవిష్కరించే

పతాకావిష్కరణకు అందరూ విధిగా హాజరుకావాలని కోరారు. అదే విధంగా హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీయంలు గుంజపడిగే రఘుపతి, బి.బైద్య, ఏరియా ఇంజనీరు పి.ఎలీషా, వై.రాజశేఖర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు (ఓసిపి2, పిఓ) మచ్చగిరి నరేందర్, ఫైనాన్స్ ఏజీయం శ్రీనివాసులు, ఏరియా సర్వే అధికారి జైనులాబద్దీన్, పారెస్టు డిజియం బానోతు కర్ణ నాయక్, ఎస్ఎస్ఓ ఇనుగాల అక్కినారాయణ, పర్సనల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దారు, ఐఈడి డిజియం చంద్రశేఖర్, సివిల్ ఎస్ఈ పద్మరాజు, ఎండి షఫీ, రాజేశ్వరి, సునీల్ ప్రసాద్, మురళి, కావురి మారుతి, కో ఆర్డినేటర్ లక్ష్మణ్, తదితరులున్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాల వితరణ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో భారతదేశ 75వ స్వతంత్ర్య భారతదేశ వజ్రోత్సవాలను పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వజ్రోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలనే ఆదేశాల మేరకు పలువురికి పట్టణంలోని ఖాదీ కాంప్లెక్స్‌లో లయన్స్‌క్లబ్ ఉచిత కుట్టుమిషన్ కేంద్రం వద్ద శనివారం జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కట్కం రాకేష్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వారా ఉచితంగా జాతీయ జెండాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఇల్లెందుల శ్రీనివాస్, ఇందూరు రాకేష్, కోట గంగాజీవన్, మహాజన్ నర్సింలు, బండారి రాజు, దొంతుల పవన్, చంద్రశేఖర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ నాయకత్వంలో యువతకు పెద్దపీట

### -బిజెపిలో చేరిన పలువురు యువకులు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

బిజెపి జిల్లా అధ్యక్షుడు బద్దం గంగాధర్ ఆద్వర్యంలో పట్టణానికి చెందిన



పలువురు యువకులు బిజెపి పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరగా వారికి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్‌లు కండువ కప్పి పార్టీలోకి శనివారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ సుస్థిర పాలనలో రాష్ట్రంలో బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపి ఆర్వింద్‌లు చేస్తున్న అభివృద్ధి చూసి బిజెపిలో యువత పెద్ద ఎత్తున చేరాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రజావ్యతిరేకంగా యువత పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన సమయం అసన్నమైందని తెలిపారు. కాగా పార్టీలో కొత్త సాయికుమార్, దువ్వ విఘ్నేశ్వర్, కోరుట్ల సంతోష్, దొంతుల అఖిల్, రాంగిరి అభినయ్, కర్ని వినయ్, సాయితేజ, శివానంద్‌లు చేరారు.

## అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

### -గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని తెలుపడం హర్షనియమని గౌడ సంఘం జిల్లాశాఖ అద్యక్షులు తాళ్లపల్లిశ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 18న సర్దార్ సర్వాయిపాపన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించిందని తెలిపారు. తెలంగాణ బహుజనవిప్లవ వీరుడు అన్ని వర్గాలను ఏకం చేసి 21 కోటలు అక్రమించుకుని ఏడు నెలలు గొల్కోండను యేలిన సర్దార్ సార్వాయిపాపన్న 350 సంవత్సరాల క్రితమే బహుజన రాజ్య స్థాపకుడై చరిత్ర సృష్టించడాని అన్నారు. కొందరు కుట్ర పూరిత విదా నాలతో పాపన్న చరిత్ర తేరమీదికి రాకుండా తొక్కి పెట్టాలని ప్రయ త్నించారని అన్నారు. నేడు టిఆర్ఎస్ప్రభుత్వం అధికారికంగా



జయంతి వేడుకలను నిర్మిస్తామని పేర్కొనడం గౌడ సామాజికవర్గానికి సరియైన గుర్తింపును రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిందని అన్నారు. హైద్రా బాద్‌లోని ట్యాంకుబండిపై పాపన్న కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పాపన్న యెలిన కోట గోడలు కూలి అనవాళ్లు లేకుండా పోతున్నాయని శిథిలావస్తకు చేరిన వాటిని మరమ్మత్తులు చేయాలని అన్నారు. కోటను రక్షిస్తే పర్యాటక కేంద్రంగా చేసి ప్రపంచానికి పాపన్న చరిత్ర అందించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర్రావు, రాష్ట్ర పురపాలక ఐటిశాఖ మంత్రి కెటి రామరావు, బిసి సంక్షేమ శాఖమంత్రి గంగుల కమ లాకర్, చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ తదితరులకు కృతజ్ఞతలు తెలి పారు.

## పద్మశ్రీ ఆవార్డు గ్రహీతను కలసిన జ్ఞానసరస్వతి ఆలయ నిర్వహకులు


చొప్పదండి ప్రభాతవార్త:



చొప్ప దండి పట్ట ణంలో అత్యంత విశిష్టత కలిగిన శివ కేశవ ఆలయ సమీ పంలో నూతనంగా నిర్మి స్తున్న జ్ఞాన సరస్వతి ఆలయ నిర్వ హకులు పద్మశ్రీ ఆవార్డు గ్రహిత శ్రీబాష్యం విజయసారథిని కలిసారు. ఈమేరకు శనివారం కరీంనగర్‌లోని శ్రీపురంలో గల ఆయన నివాసంలో కలిసి ఆలయ నిర్మాణం గురించి నిర్వహకులు వివరించారు. ఆలయ విశిష్టతను జ్ఞాన సరస్వతి అమ్మవారి విశిష్టతను చొప్పదండి ప్రశస్తిని చాటుతూ సంస్కృతంలో శ్లోకాలు పాటలు రాయాలని ఆలయ కమిటి నిర్వహకులు శ్రీబాష్యం విజయ సారథికి విన్న వించారు. ఆలయ నిర్వహకులు సింహచలం జగన్ మోహన్‌స్వామి, గుర్రం ఆనందరెడ్డి, సంబోజి శేఖర్, తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్, కందుల స్కైలాబ్‌గౌడ్, కుర్మచలం రత్నాకర్, పుల్యాల లక్ష్మారెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్, మొలుమురిరమేష్, గోనే రవి, తదితరులు పాల్గోన్నారు. ఈసందర్బంగా పద్మశ్రీ ఆవార్డు గ్రహితను ఆలయ కమిటి నిర్వహకులు పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో తెలంగాణ సిద్దాంత కర్త ఉద్యమ స్ఫూర్తిప్రధాత ప్రొఫేసర్ కొత్తపల్లి జయశంకర్ 88వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులను అర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి దిశ, దశను నిర్దేశించిన మహానుబావుడు జయశంకర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాడూరి శ్రీనివాస్, నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ఖాజా అలి, మున్సిపల్ మేనేజర్ డి.ప్రశాంత్‌కుమార్, జూనియర్ సహయకులురవీందర్,శ్రీదర్ రెడ్డి, అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గోన్నారు.

## చేనేత బతుకుకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం

### -వస్త్రోత్పత్తి సంఘం అద్యక్షులు ఎన్నం మునిందర్

చొప్పదండిప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం చేనేత బ్రతుకుకు భరోసా కల్పించడం హర్షనియమని వస్త్రోత్పత్తి సంఘం అద్యక్షులు ఎన్నం మునిందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు బీమా కల్పించడం అభినంద నియమని అన్నారు. ఐదు లక్షల బీమా కల్పించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖ రావు పురపాలక శాఖమంత్రి కెటి రామరావుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత జాతీయ దినోత్సవం సందర్బంగా ఐదు లక్షల ఉచిత బీమా పథకాన్ని ప్రారంభించడం కార్మికులకు అండగ నిలిచినట్లని అన్నారు. ఈబీమా వల్ల ఎనబైవేల మంది నేతన్నలకు దీమా కలుగుతుందని అన్నారు.

## మద్యాహ్న బోజనాన్ని తనికి చేసిన సర్పంచ్

కొడిమ్యాల ప్రభాతవార్త:

మండల పరిదిలోని తీర్మలాపూర్ హైస్కూల్ మద్యాహ్న బోజనాన్ని సర్పంచ్ గంగుల ఆకస్మిక తనికి చేశారు. ఈ సందర్బంగా బోజన కార్మికులతో వారు మాట్లాడుతూ వంటలు బాగున్నాయని, రోజు నాణ్యమైన బోజనం పిల్లలకు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గంగులమల్లేష్‌యాదవ్, కార్యదర్శి జె. కొమురయ్య, ప్రధానోపాధ్యాయులు ఐలయ్య, పాఠశాల ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గోన్నారు.

## శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయమునకు విరాళం అందించిన భక్తులు

కొడిమ్యాల(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయం పున:నిర్మాణం కొరకుఆలయ నిర్మాణ కమిటీలో సభ్యునిగా ఉన్న కొండ లక్ష్మణ్ - రాధ వీరి కుమారుడు అఖిల్ కుటుంబం రాజపోషకులుగా యాభైవేల పదహారు రూపాయలను ఆలయమునకు విరాళంగా అందజేసినారు. ఇట్టి విరాళం అందించిన కుటుంబమునకు అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారి తీర్థప్రసాదములు అందజేసి మంగళశాసనములు తెలిపారు. ఇట్టి దాతల కుటుంబానికి ఆలయ నిర్మాణ కమిటి గ్రామస్తుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

కోనరావుపేట,(ప్రభాతవార్త



పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటా రని అంగన్వాడీ టీచర్ హసీనా అన్నారు. శనివారం కోనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన గంటలోపే బిడ్డలకు తల్లిపాలు పట్టించడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగు తుందన్నారు. అనంతరం గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరించేందుకు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ఎల్లవ్వ, పంచాయతీ కార్యదర్శి రజిత, బాలింతలు, గర్భిణీలు, ఎఎన్ఎంలు ఉన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి ఉత్సవాలు

కోనరావుపేట,(ప్రభాతవార్త



కోనరావుపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు సర్పంచ్ పోకల రేఖ అన్నారు. ఈ సందర్భంగా ఆమె జయశంకర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రేఖ మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యూహాలను రచించి, సాధించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఎగిసిపడేలా దశ దిశలను చూపారని అన్నారు. తెలంగాణ సాధించుకున్న ఘనంగా జయశంకర్‌కు చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చారి,నాయకులు పోకల సంతోష్,శంకర్‌గౌడ్,శ్రీనివాస్,వార్డు సభ్యులు, స్థానికులు ఉన్నారు.

## గద్దె గట్టు చెరువు కట్ట గండి పూడ్చివేత

కోనరావుపేట,(ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామ శివారులోని గద్దె గట్టు చెరువు కట్టకు పడ్డ గండిని స్థానికులు పూడ్చివేశారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు తూము వెనుక భాగంకు గండి పడింది. దీనిని గమనించిన ముదిరాజ్ సంఘం సభ్యులు స్పందించి, వెంటనే సభ్యులంతా కలిసి ఇసుక బస్తాలు వేసి పూడ్చివేశారు. తిరిగి వర్షాలకు కురిస్తే పూర్తిగా కట్ట తెగే ప్రమాదం ఉందనీ, వెంటనే ఇరిగేషన్ అధికారులు స్పందించి కట్టకు మరమ్మతులు చేయాలని సంఘ సభ్యులు కోరారు. శ్రమదానంతో కట్టకు మరమ్మతులు చేసిన ముదిరాజ్ సంఘ సభ్యులకు వైస్ఎంపీపీ వంగపల్లి సుమలత, ఉప సర్పంచ్ మల్లేశంయాదవ్, టీఆర్ఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్, రవీందర్, నేనర్ల శ్రీనివాస్ ఉన్నారు.

# వీఆర్ఏలపై ప్రభుత్వానికి కనికరం ఏదీ ?

### సిద్ధించిన స్వరాష్ట్రంలో సమ్మెలతో నిరసన తప్పదా ?

### 14వ రోజు కొనసాగుతున్న నిరవధిక సమ్మె

చిగురుమామిడి, (ప్రభాతవార్త



కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కొలువులు పక్క కావాలంటే సమ్మెలు తప్పవా ? విధులు బహిష్కరించి, ఇచ్చే చాలీ చాలని గౌరవ వేతనాన్ని సైతం త్యాగం చేసి, ఆర్థిక ఇబ్బందులతో కుస్తీ బట్టి కుటుంబాలను రోడ్డున పడేయా ల్సి వస్తుందేనా, ఆత్మహత్యలు చేసుకో వాల్సి వస్తుందేనా అంటు 14 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా కనికరం చూపని ప్రభుత్వంపై వీఆర్ఏలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మొన్న ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, నిన్న వీఆర్ఓలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్న ప్రభుత్వంపై నిప్పులు చెరుగు తున్నారు. నెలల తరబడి పార్ట్ టైం పేరుతో దినమంతా వెట్టి చాకిరి చేయించు కుంటున్న ప్రభుత్వం వీఆర్ఏలపై కక్ష సాధింపు చర్యలు చేయడం దురదృష్టమంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమోషన్లు ఇవ్వాలని, వారసులకు ఉద్యోగ జీవోను విడుదల చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన హామీల, జీవోలను వెంటనే విడుదల చేయాలని వీఆర్ఏలు కోరుతున్నారు. ప్రభుత్వం నుండి తమకు న్యాయం జరిగేంత వరకు సమ్మె కొన సాగు తుందని వారు హెచ్చ రించారు. అనంతరం వంటా వార్పు చేసుకొని రోడ్డుపై భైఠాయించి భోజనాలు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ నలువాల మల్లేశం, జేఏసీ జనరల్ సెక్రటరీ కిన్నెర కొమురయ్య, చిగురుమామిడి మండల అధ్యక్షుడు కూన రాజేందర్, ఉపాధ్యక్షుడు నారాయణపురం రాజు, జేఏసీ కోచైర్మన్ అందె రవీందర్, వీఆర్ఏలు స్వాతి, విజయ, శ్రీకాంత్, అనిత, వెంకటనర్సు, రజనీకాంత్, సరస్వతి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలి

### - సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, (ప్రభాతవార్త.



సింగరేణి సంస్థ 2021-22 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల పిల్లల చదువుల కోసం, హాస్టల్ ఫీజులు, కాలేజీ ఫీజులు చెల్లించడానికి కార్మికులు ఎదురు చూస్తున్నారని, సరైన సమయంలో ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం జాప్యం చేస్తూ ద్వంద వైఖరిని అవలంబిస్తుందని అన్నారు. కార్మిక కుటుంబాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ఆకుల హరిష్, సాయవేణి సతీష్, పెండం సత్యనారాయణ, వై.కోటయ్య, సంగాని సాంబయ్య, బోడకుంట రాజేశం, సిరిపురం నర్సయ్య, పల్లె శ్రీనివాస్, ఆరెపల్లి వెంకటరాజం, మాదాసు రవీందర్, కుక్కల రాజయ్య ఉన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త :



తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికులు,ఉద్యమకారులు ప్రొఫెసర్ జయశంకర్ అని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు.శనివారం జయశంకర్ జయంతి సందర్భంగా జడ్పీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించారని,తెలంగాణ జన హృదయల్లో సదా నిలిచివుంటారని అన్నారు. సబ్బండ వర్గాల సమగ్రాభివృద్ధి కోసమే తెలంగాణ స్వరాష్ట్రం అని తెలిపిన జయశంకర్ ఆశయాలను సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని సాధించిన 8 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిఈవో గౌతం రెడ్డి,డిప్యూటి సీఈవో గీత కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం కోసం త్వరగా స్థల సేకరణ చేసి అందుబాటులోకి తేవాలి

గోదావరిఖని, (ప్రభాతవార్త.



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రి కోసం త్వరితగతిన స్థల సేకరణ చేసి, వెంటనే నిర్మించాలని సిపిఐ నగర సమితి పక్షాన ఢిల్లీలోని ఈఎస్ఐ కార కార్పొరేషన్ చైర్మన్ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులు, వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వారికి మెరుగైన వైద్యం అందించడం కోసం వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వంద కోట్ల రూపాయలు వాపస్ పోకుండా రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి స్థల సేకరణ చేసి ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు.

## మాజీ యంపిటిసి మాల్లారెడి నీ పరామర్శించిన వోరగంటీ

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుట మడలం పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ సామాజిక ఉద్యమ కారుడు మాజీ యంపిటిసి గోల్ల మాల్లారేడ్డి అనా రోగ్యంతో బాధ పడుతుండగా తెలంగాణ రాష్ట్ర అహారభద్ర కమీషన్ సభ్యులు వోరగంటీ ఆనంద్ వారిని హైదరాబాద్లో వారీ నీవాసంలో పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను గురించి అడిగీ తెలుసుకోని మనోధైర్యాన్ని నింపారు

## మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త :



మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శనివారం కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు అనేక కార్యక్రమాల ద్వారా తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో అందర్ని భాగస్వాములు చేయడంలో కీలక పాత్ర వహించారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలరు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ కృషి ఫలితంగానే ఏర్పడ్డ తెలంగాణ

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్**



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ కృషి ఫలితంగానే తెలంగాణ ఏర్పడిందని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ 88వ జయంతిని స్థానిక టిబిజికెఎస్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్ర పటానికి టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జయశంకర్ సార్ కృషి, ఆలోచన విధానం మరువలేనిదని, రాష్ట్ర ఏర్పాటు జరగక పోతే తెలంగాణ ప్రజలు ఎదు ర్కొంటున్న వివక్షను రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ ఎన్నో ఉద్యమాలు ప్రజలను ఏకం చేసి చేస్తూ పోరాటాలు నిర్వహించారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటులో ప్రొఫెసర్ జయశంకర్ సార్ కృషి ఎన్నటికి మరువలేనిదని న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, బేతి చంద్రయ్య, మునుకుల అనిల్ రెడ్డి, మల్లికార్జున్, తోకల సమ్మయ్య, మహేందర్, రవీందర్, రాకేష్, చౌడ శ్రీనివాస్, రౌతు రాజు తదితరులున్నారు.

## ఆదివరహ స్వామి జయంతి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు జరుగనున్న మండల కేంద్రంలోని శ్రీ ఆదివరహ స్వామి జయంతి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఇనగంటి ప్రేమలత జగన్నాథ రావు, కార్యనిర్వహన అధికారి కాంతా రెడ్డి, ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాద చార్యులు తెలిపారు. 8వ తేదీన సుప్రభాతం, ఆరాధన, సేవా కాలం, నిత్య అభిషేకం, గోష్టి, గోపూజ, యోగశాల ప్రవేశం, ఆదివరహ హవనము ఉంటుందని, 9న నిత్య హోమం, పూర్ణాహుతి, నిత్యాభిషేకం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 10న శతఘట అభిషేకం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. శ్రీ ఆదివరహ స్వామి జయంతి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని వారు స్పష్టం చేశారు. కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, జడ్పి చైర్మన్లతోపాటు ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరు కావాలని ఆలయ నిర్వహకులు కోరారు.

## ఒడిస్సీలో జాతీయ ఏకత్వ సంబరాలు

కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:



నగరంలోని గణేశ్‌నగర్‌లోని ఒడిస్సీ పాఠశాలలో 75వ స్వాతంత్ర్య సంబరాలను పురస్కరించుకుని భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం అనే అంశంతో పాటు జాతీయ భావన ఏకత్వ సంబ రాలను జరుపుకున్నారు. చిన్నారులు వివిధ రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలను, వేషభాషలను, పండుగలను ప్రదర్శించి ఆహుతులను ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ సరిత రేగులపాటి మాట్లాడుతూ దేశభక్తిని, పౌరుల భాద్యతలను, దేశంలోని పరిస్థితులపై అవగాహన కల్పించడానికి జాతీయ ఏకత్వ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాల చైర్మన్ సుధాన్ష్ రెడ్డి చిన్నారులను అభినందించారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ ఆద్వర్యంలో జయశంకర్‌కు నివాళి

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సంధర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి సర్దార్ రణధీర్ సింగ్ రాణా ఆద్వర్యంలో కరీంనగర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సిద్దాంతకర్తగా, ఉద్యమ స్పూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకై ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఉద్యకారుడి నుంచి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణ దిక్సూచిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి నారాయణ, యూత్ ప్రెసిడెంట్ నితిన్ కుమార్, పవన్ ప్రణయ్, యశ్వంత్, ఇతరులున్నారు.

## బిడ్డకు తల్లి పాలే శ్రేయస్కరం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



బిడ్డకు తల్లి పాలే శ్రేయస్కరమని కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి రవి, సర్పంచ్ ఆకుల ఓదెలు అన్నారు. మండలంలోని గుండారం గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లి పాల వారోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణులకు, పిల్ల తల్లులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్‌లు విజయలక్ష్మి, శివనాగాంజలి, ఎఎన్‌ఎం ఇందిరా తదితరులున్నారు.

## తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్

**- ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 88వ జయంతి వేడుకలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని పలువురు వక్తలు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ 88వ జయంతి వేడుకలను గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, డిప్యూటీ కమీషనర్ నారాయణ రావు నివాళి అర్పించారు. అదేవిధంగా స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను నాయకులు తోడేటి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా జయశంకర్ సార్ చిత్ర పటానికి నాయకులు పిటి.స్వామి, పాతపల్లి ఎల్లయ్య, తోడేటి శంకర్ గౌడ్, దీటి బాలరాజు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా ఏరియాలోని టిబిజికెఎస్ కార్యాలయం వద్ద తెలంగాణ జాగృతి నియోజక వర్గ యూత్ కన్వీనర్ వెయ్యిగండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించగా జిల్లా అధ్యక్షులు సంగ్రామ్ సింగ్ ఠాకూర్, జిల్లా అధికార ప్రతినిధి అందె సదానందం పాల్గొని జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జాగృతి జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పంచారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘంతో నాకు ఎలాంటి సంభదం లేదు

గంగాధర,ప్రభాతవార్త.

ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘంతో తనకు ఎలాంటి సంబంధం లేదంటూ గంగాధర మండల అంబేద్కర్ యువజన సంఘం మండలాశాఖ ఉపాధ్యక్షులుగా గంగాధర రఘు అన్నారు. ఆల్‌ఇండియా సంఘం పేరుతో చలామని అవుతున్న తాళ్ళ శ్రీనివాస్ తన పేరుతో అనుమతి లేకుండా సూచిస్తూ ఆల్‌ఇండియా అంబేద్కర్ సంఘం ప్రధానాకార్యదర్శి అంటూ ప్రచారం చేయడం సరియైంది కాదని అన్నారు. మున్ముందు తన పేరును వాడకూడదని కోరుతున్నట్లు తెలిపారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 06, ప్రభాతవార్త :



శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం సన్నిధిలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. శనివారం అయ్యప్ప దేవాలయంలో శివ రాజయోగి కృష్ణ స్వామిజీ ఆద్వర్యలో శివపార్వతుల కళ్యాణం నిర్వ హించారు. ఉదయం శివపార్వతుల కళ్యాణం, శివమహ యోగులైన నాయనర్‌ల జీవిత చరిత్రపై స్వామిజీ ప్రవచనాలు, మద్యాహ్నం ద్వాదశ జ్యోతిర్లింగాలకు అభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగా శివరాజయోగి మాట్లాడుతు ప్రతి ఒక్కరు ఒకరిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. శివభక్తులైన నాయనర్‌ల జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం ట్రస్ట్ అద్యక్షులు, గురుస్వామి రాచ విద్యాసాగర్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గడ్డం భగవాన్, సభ్యులు కూన సురేష్, బొందుగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

**- రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 8 నుంచి 22 వరకు రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వ జ్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమీషనర్ బి.సుమన్ రావు తెలిపారు. రామగుండం నగర పలక సంస్థ కార్యాలయంలో వార్డు అధికారులు, ఆర్‌పిఎలతో నిర్వహించిన వేర్వేరు సమావేశాల్లో వజ్రోత్సవాల నిర్వహణ ఏర్పాట్ల గురించి చర్చించారు. కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. మంగళవారం నుంచి ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. పదిహేను రోజుల కార్యక్రమాల్లో భాగంగా 10న మొక్కలు నాటడం, 11న ప్రీడం రన్, 12న జాతీయ సమైక్య రక్షాబాంధన్, 13న ర్యాలీ, 14న కళాకారుల ప్రదర్శన, 15న వేడుకలు, 16న సామూహిక గీతాలాపన, 17న రక్తదానం, 18న ఫ్రీడం కప్ ఆటల పోటీలు, 19న పళ్లు, మిఠాయిల పంపిణీ, 20న రంగోలి, 21న కౌన్సెల్ ప్రత్యేక సమావేశం, ఇరవై రెండున ముగింపు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రాష్ట్రసాధనకై ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విధ్యార్థి దశ నుంచే పోరాడిన మహోన్నత వ్యక్తి, తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్యాం ప్రసాద్‌లాల్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ 88వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సిద్దాంతకర్తగా పేరు పొందిన జయశంకర్ సార్ ఎంతో మందికి మార్గనిర్దేశకులని పేర్కొన్నారు. తెలంగాణ సాధనతో సాధించే విజయాలను ముందుచూపుతో ఆలోచించిన వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ, డీఎంహెచ్‌వో జువేరియా, పిడి మెప్మా రవీందర్, డీఏవో వి.శ్రీధర్, డిపివో వీరబుచ్చయ్య, డిఆర్డీవో శ్రీలత, కలెక్టరేట్ ఏవో నారాయణ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# క్రీడామైదానంకు దారేట్లా..

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని సెంటీనరీకానీలో గల రాణీరుద్రమ దేవి క్రీడా ప్రాగణంలోకి వేళ్ళాలంటే దారేట్లా అన్ని పలువురు క్రీడాకారులు, వాకింగ్, వ్యయమంకు వేళ్లేవారు ప్రశ్నింస్తున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల ఆర్జీ3 సింగరేణి సంస్థలోని కార్మికుల, వారి కుటుంబ సభ్యుల, ప్రభావిత గ్రామాల వారికి ఉయోగకరంగా ఉండేదుంకు ఏన్నో లక్షల నిధులు వెచ్చించి వారి ఆర్యోగాలను కాపాడుట కొరకు ఏర్పాటు చేసిందే రాణీరుద్రమ దేవి క్రీడా ప్రాగణం.! అయ్యితే గత కొద్ది రోజులుగా భారీ స్థాయిలో కురుస్తున్న వర్షాలతో ఈ క్రీడా ప్రాగణంలోకి వేళ్లే ప్రధాన గేట్ వద్ద భారీ స్థాయిలో నీరు చేరి బురదమయంమైంది. దీంతో ఈ రాణీరుద్రమ దేవి క్రీడా ప్రాగణంలోకి వేళ్ళాలడానికి క్రీడాకారులు,వాకింగ్‌కి వేళ్లే వారు, వ్యయాయమంకు వచ్చేవారు వారు తీసుకచ్చే వాహనాలను గత్యంతరం లేకా రోడ్డకుపై వరకు, తదితర ప్రాంతాల్లో పెట్టి చెప్పులను, షూలను చేతపట్టుకొని ఈ బురదలోంచి క్రీడా ప్రాగణంలోకి వెళ్తున్నారు. ఇప్పట్టికైనా సంబంధిత సింగరేణి అధికారులు వేంటనే స్పందించి ఈ క్రీడా ప్రాగణంకి వేళ్లే ప్రధాన గేట్ వద్ద భారీ స్థాయిలో నీరు చేరి బురదమయంమైనా స్థలంలో మట్టిపోసి రోడ్డును పునరుద్దరించి, అలాగే వర్షంతో అక్కడక్కడా వాకింగ్ ట్రాక్ గుంతలు ఏర్పాడ్డాయని దీనినిపై ప్రత్యేక దృష్టి పెట్టి పునరుద్దరించాలని పలువురు క్రీడాకారులు, వాకింగ్, వ్యయమంకు వేళ్లేవారు ముక్తకఠంతో కోరుతున్నారు.

## బిడ్డకు తల్లి పాలు శ్రేష్టం


రామడుగు, ప్రభాతవార్త:




పుట్టిన బిడ్డకు మొదటి గంటలో పట్టించే తల్లి పాలు ఎంతో శ్రేష్టమని లయన్స్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. శనివారం లయన్స్ క్లబ్ గోపాల్ రావుపేట ఆద్వర్యంలో తల్లిపాల వారోత్స వాలను స్థానిక అంగన్‌వాడీ కేంద్రం 1లో నిర్వహించారు. ఈ సంధర్బంగా ముఖ్య అతిథిగా హాజరైన కర్ర శ్యాం సుందర్‌రెడ్డి మాట్లాడుతూ బాలింతలు పాప పుట్టిన మొదటి గంటలో పట్టించే ముర్రిపాలు ఎంతో పోషకాలు అందిస్తాయని తల్లులు ఆరునెలల వరకు క్రమం తప్పకుండా తల్లిపాలు త్రాగించాలని, వాటి మూలంగా పుట్టిన బిడ్డకు రోగ నిరోధకు శక్తి పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. పుట్టిన బిడ్డకు రోగ నిరోధకు శక్తి పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. అనంతరం తల్లులకు, గర్భిణులకు, పిల్లలకు లయన్స్ క్లబ్ సభ్యులు పండ్లు పంపిణీ, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చాడ దామోదర్‌రెడ్డి, జోన్ చైర్మన్ కర్ర శ్యామ్ సుందర్‌రెడ్డి, సెక్రటరీ అట్ల శ్రీనివాస్‌రెడ్డి, కర్ర రాజిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ విజయ, ఆయా, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## వేర్వేరుగా ఆచార్యునికి ఘన నివాళులు

రామడుగు, ప్రభాతవార్త:



ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్‌కు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో మల్హోత్రా స్థానిక సర్పంచ్ పంజాల ప్రమీల ఎంపిపి కవిత, మండల పరిషత్ సిబ్బంది, ఎంపిటిసి సభ్యులు జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ముందు మొక్కలు నాటి నీరు పోశారు. అదే విధంగా మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాలులో విశ్వ బ్రాహ్మణులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వడ్లూరి రాజేందర్, మాజీ సర్పంచ్ పంజాల జగన్మోహన్ గౌడ్, సముద్రాల శ్రీనివాస్ భద్రయ్య, ఆరిఫ్ జవ్వాజి కాంతయ్య, కట్ట రవీందర్, మాధవచారి, మేడారం సత్యనారాయణ, గాలిపెల్లి రాజు, కుమారస్వామి తదితరులున్నారు.

# సబ్‌ఇన్స్‌పెక్టర్ వ్రాత పరీక్షకు మంథని జెన్‌టియూహెచ్ సిద్ధం

రామగిరి-ప్రభాతవార్త




నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సబ్‌ఇన్స్‌పెక్టర్ వ్రాత పరీక్షలో భాగంగా రామగిరి మండలంలోని సెంటీనరీ కాలనీ మంథని జెఎన్‌టి యూహెచ్‌లో మొత్తం 1138 మంది రాయడంకు సిద్ధం చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీ గల మంథని జెఎన్‌టియూహెచ్ యూనివర్శిటిలో నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సబ్‌ఇన్స్‌పెక్టర్ ఎంపికకు సబంధించిన వ్రాత పరీక్ష నిర్వహణకు రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీ మంథని జెఎన్‌టియూహెచ్‌లో అన్ని ఏర్పాట్లను ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్ చేయ్యగా శనివారం గోదావరిఖని ఏసిపి గిరిప్రసాద్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆయన వేంట మంథని సీఐ గడిగొప్పుల సతీష్, రామగిరి ఎస్సై కటికె రవిప్రసాద్‌లు కళాశాల సిబ్బందిలున్నారు.

## తెలంగాణ ఉద్యమంకు ఊపిరే అచార్య జయశంకర్

రామగిరి-ప్రభాతవార్త



నాలుగు కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల కొరిక తెలంగాణ రాష్ట్రా సాధన ఈ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంకు ఊపిరే కొత్తపల్లి జయ శంకర్ అని సర్పంచ్ కొండవేన ఓదేలు యాదవ్ శనివారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామా పంచాయితీ కార్యలయంలో ప్రొపెసర్ కొత్తపల్లి జయ శంకర్ 88వ జయంతి పురస్కరించుకొని, అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో సర్పంచులు గ్రామా పంచాయితీ కార్యలయాల్లో వారి చిత్రపటానికి పూలమాల వేసిన వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల ప్రజల కొరిక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రా సాధన అని, ఈ రాష్ట్ర సాధనకు ప్రొపెసర్ కొత్తపల్లి జయ శంకర్ ఉద్యమంకు చైతన్యాన్ని ప్రతి ఒక్కరిలో కలిగించి ఊపిరి నింపారని అన్నారు. 1969లో జన్మించిన ఆయన జీవిత చరిత్రలోని ఘట్టాలను, వారు మలి దశ ఉద్యమంలో పాల్గోన్న తీరును వారు స్మరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ గ్రామాశాఖ అధ్యక్షులు గద్దల శంకర్, నాయకులు వేగొలపు శ్రీనివాస్ గౌడ్, దుద్దిళ్ల రాజు, కొండవేన ప్రభాకర్ యాదవ్, చింతం మహేందర్, పంచాయితి కార్యలయ సిబ్బంది తదితరులున్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎస్‌యూ ఘన నివాళి

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని శనివారం శాతవాహన యూనివర్సిటీలో ఆయన చిత్రపటానికి ఉపకులపతి ప్రొఫెసర్ మల్లేశ్ సంకసాల పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ సార్ ప్రస్థానం తెలంగాణ సాధన కొసమే జరిగిందన్నారు. 2009 సంవత్సరం నుంచి జయశంకర్ సార్‌తో కలిసి తెలంగాణ ఉద్యమంలో పనిచేసే అవకాశం కలిగిందని గుర్తు చేసుకున్నారు. నీళ్లు, నిధులు, నియామకాలే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా ఉద్యమాన్ని నడిపిన మహానుభావుడు జయశంకర్ అని కొనియాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ వరప్రసాద్, వీసి ఓఎస్‌డి శ్రీరంగ ప్రసాద్, ఎం.రతంజ్యోతి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పి.ప్రసాద్, రవీందర్, హరికిషన్, క్యాంపస్ కళాశాలల ప్రధాన ఆచార్యులు, అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌సార్ మహోన్నత ఉద్యమ శిఖరం

### ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు రామారావు

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:




తెలంగాణ సిద్దాంతకర్త ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ 88వ జయంతి సంధర్బంగా కరీంనగర్ పట్టణంలోని విగ్రహానికి శనివారం ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన జయశంకర్ సార్ మహోన్నత ఉద్యమ శిఖరం అని రామారావు కొనియాడారు. అన్ని ప్రాంతాలు అన్ని వర్గాల ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు సమానంగా అందాలని చాటి చెప్పిన గొప్ప మహనీయుడన్నారు. కొత్తపెల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర మహాత్ముడని ఆయన అభివర్ణించారు. ఆయన కలలు కన్న తెలంగాణ సమాజ అభివృద్ధికి పాలకులు గట్టిగా పాటుపడడమే ఆచార్యకు నిజమైన నివాళి అని తెలిపారు. రాష్ట్ర సమాఖ్య నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, చెన్నమనేని పురుషోత్తం రావు, బుస్సా శ్రీనివాస్, పెండ్యాల రాంరెడ్డి, డాక్టర్ దీపక్‌బాబు తదితరులున్నారు.

# స్పీడ్ బ్రేకర్‌తో ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదం

### సరిచేసి ప్రాణాలను కాపాడాలి:రామగిరి ప్రజలు

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీ జెండా చౌరస్తా వద్ద గల స్పీడ్ బ్రేకర్‌తో నిత్యం ప్రయా ణికుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడు తోందని పలువురు ప్రయాణికులు, పరిసరా ప్రాంతంలోని షాపింగ్,నివాసులు ఆరోపి స్తున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలం లోని మంథని-పెద్దపల్లి ప్రధాన రోడ్డు సెంటీనరీ కాలనీ జెండా చౌరస్తా వద్ద ప్రయాణికులకు ప్రమాదాలను అరికట్టడంకు అర్‌అండ్‌బి అధికారులు గతంలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ ప్రస్తుతం ఏర్పాపడకుండా ప్రమాదంగా మారి అనేక ప్రమాదాలు జరుగుతూ ప్రమాదాలకు కేరాఫ్ నిలయంగా మారుతోందని, పలువురు నిత్యం ప్రమాదాలకు గురై చిన్నచిన్న గాయాలతో బయట పడుతున్నారు, ఇప్పట్టికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే వాహనదారులకు ఏర్పాడకుండా స్పీడ్ బ్రేకర్‌పై రేడియం (స్టికర్లు) మార్క్ లేకుండా మారి, ప్రమాదాలకు నిలయంగా మారిన స్పీడ్ బ్రేకర్‌ను సంబంధిత అధికారులు స్పందించి సరిచేసి ప్రాణాలను కాపాడుతారో.? లేకా ఎవ్వరి ప్రాణాలు పోతే మాకేంటీ అంటూ చూస్తూ కుర్చుంటారో.? వేచి చూద్దాం.!



**సరిచేసి ప్రాణాలను కాపాడాలి: షాపింగ్ యాజమానులు**

సెంటీనరీకాలనీలోని జెండా చౌరస్తా వద్ద గతంలో రోడ్డు నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన ఈ స్పీడ్ బ్రేకర్ ప్రస్తుతం వాహ దారులకు, స్థానికులకు, తదిరులకు ఏర్పాడక పోవడంతో అనేక ప్రమాదాలు జరుగు తున్నాయి, ఇటీవలే శుక్రవారం సాయంత్రం ఓ.. వాహదారుకు ఈ స్పీడ్ బ్రేకర్ చాలా ప్రమాదకరంగా మారడంతో పాటు స్పీడ్ బ్రేకర్ ఏర్పాడక పోవడంతో వాహదారు కిందపడి చిన్నచిన్న గాయాలతో బయటపడటం జరిగిందని, ఇలాంటివి అనేకంగా జరిగాయని, ఇప్పట్టికైనా ఎవ్వరి ప్రాణాలను ఈ స్పీడ్ బ్రేకర్ పొట్టన పెట్టుకోక ముందే ఈ స్పీడ్ బ్రేకర్‌ను సంబంధిత శాఖ అధికారులు సరిచేసి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాలను సాగించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆచార్య జయశంకర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ చిత్ర పటానికి అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళి అర్పించారు. అనంతరం ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ సార్ పాత్ర మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా బిసి అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, కలెక్టరేట్ ఎఓకైవై ప్రసాద్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.



## సిఎం కెసిఆర్‌కు తన కుమారుని మొదటి వివాహ శుభ లేఖ అందించిన రామగుండం ఎమ్మెల్యే చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా తెరాసా అధ్యక్షులు కోరుకంటి చందర్ తన కుమారుడు మణిదీప్ వివాహ మొదటి శుభలేఖను రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అందించి వివాహానికి సాధారంగా ఆహ్వానించారు. మణిదీప్ వివాహం ఈ నెల 21న గోదావరిఖనిలో జరుగనుండగా, కుమారుడు మణిదీప్, కుమార్తె ఉజ్వలతో సిఎం కెసిఆర్ శనివారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో కలిసి మొదటి శుభలేఖను అందించారు. సాధారంగా పెళ్లికి ఆహ్వానించారు. మణిదీప్‌కు కెసిఆర్ ఆశీస్సులు అందించారు. మొదటి శుభలేఖను ఇలవేల్పుకు అందించడం సంప్రాదయమని, తనకు రాజకీయ జీవితాన్ని అందించిన సిఎం కెసిఆర్ తన ఇలవేల్పని, అందుకే మొదటి శుభలేఖను వారికే అందించామని ఎమ్మెల్యే చందర్ తెలిపారు.

# నేడే ఎస్ఐ అభ్యర్థుల ప్రాథమిక రాత పరీక్ష

**- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ**

**- దళారులను నమ్మి మోసపోవద్దు - పోలీస్ కమిషనర్ సత్యనారాయణ**

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** జిల్లాలో ఆదివారం జరిగే ఎస్ఐ ప్రాథమిక రాతపరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కరంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు రాత పరీక్ష కొనసాగుతుందని చెప్పారు. ప్రిలిమ్స్ రాత పరీక్ష సంధర్బాన్ని పురస్కరించుకుని రామకృష్ణాపూర్ కాలనీలోని వాగేశ్వరి, తిమ్మాపూర్, నుస్తులాపూర్‌లలోని శ్రీ చైతన్య, జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలు, కాశ్మీర్‌గడ్డలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాల, మంకమ్మతోటలోని శ్రీచైతన్య డిగ్రీ,పీజీ కళాశాల, బైపాస్ రోడ్డులోని వివేకానంద ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 11854 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్ష జరిగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ అవకతవకలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగా ఉదయం 9 గంటల వరకు చేరుకోవాలని చెప్పారు. ఒక్క నిమిషం ఆలస్యం అయినా అభ్యర్థులను అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థుల హాజరును తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హాల్ టికెట్‌నకు ఎడమవైపున ఫోటోను అంటించి తీసుకురావాలని తెలిపారు. సెల్‌ఫోన్లను అనుమతించడం జరగదని, బ్లూ లేదా బ్లాక్ పెన్నులను మాత్రమే తీసుకురావాలన్నారు.



**దళారులను ఆశ్రయించి మోసపోవద్దు:** ఎస్సై ఉద్యోగాల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ అన్నారు. అభ్యర్థుల ప్రతిభ, సామర్థ్యాల ఆధారంగానే పారదర్శకంగా ఎంపిక విధానం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపిక చేస్తామంటూ మాయమాటలతో బోల్తా కొట్టించే దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వక్రమార్గంలో ఉద్యోగాలను సాధించడం అసాధ్యమన్నారు. దళారుల ప్రలోబాలకు లోనై డబ్బులు అందజేయడం, వారు విధించే ఎలాంటి షరతులను అంగీకరించడం చేయకూడదని చెప్పారు. ఉద్యోగాలకు ఎంపిక చేస్తామంటూ సంచరించే దళారుల కదలికలపై ఏమాత్రం సమాచారం ఉన్నా పోలీసులకు తెలియజేయాలని కోరారు. అభ్యర్థుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని మోసాలకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీఆంజనేయస్వామి ఆలయంలో పూజలు



**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని మొయిన్‌రోడ్‌లోని శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా అన్నపూజ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఆలయంలో షిర్డీ సాయి భజన మండలి వారిచే ప్రత్యేక భజనలు చేపట్టారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ అధ్యక్షుడు గుంటుక జ్ఞానేశ్వర్, మాజీ ధర్మకర్తలు గాండ్లోజి రాజయ్య, అన్నం హరీష్, సామల గంగనర్సయ్య, పూజారి ఉద్దంటి శ్యాంసుందర్, ఈఓ సుదర్శన్, జూనియర్ అసిస్టెంట్ పెడిపల్లి నర్సయ్య, మనోజ్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.


# వీఆర్ఏలపై ప్రభుత్వానికి కనికరం ఏదీ?

**– సిద్ధించిన స్వరాష్ట్రంలో సమ్మెలతో నిరసన తప్పదా ?**

**- 14వ రోజు కొనసాగుతున్న నిరవధిక సమ్మె**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కొలువులు పక్క కావాలంటే సమ్మెలు తప్పవా ? విధులు బహిష్కరించి, ఇచ్చే చాలీ చాలని గౌరవ వేతనాల్ని సైతం త్యాగం చేసి, ఆర్థిక ఇబ్బందులతో కుస్తీ బట్టి కుటుంబాలను రోడ్డున పడేయాల్సిందేనా, ఆత్మహత్యలు చేసుకోవాల్సిందేనా అంటు కరీంనగర్ కలెక్టరేట్ ముందు 14 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా కనికరం చూపని ప్రభుత్వంపై వీఆర్ఏలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మొన్న ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌లు, నిన్న వీఆర్ఓలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్న ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్నారు. నెలల తరబడి పార్టు టైం పేరుతో దినమంతా వెట్టి చాకిరీ చేయించుకుంటున్న ప్రభుత్వం వీఆర్ఏలపై కక్ష సాధింపు చర్యలు చేయడం దురదృష్టమంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ న్యాయపరమైన డిమాండ్లు వీఆర్ఏలకు పేస్కేల్ వర్థింపచేయాలని, ప్రమోషన్లు ఇవ్వాలని, వారసులకు ఉద్యోగ జీవోను విడుదల చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన హామీల, జీవోలను వెంటనే విడుదల చేయాలని వీఆర్ఏలు కోరుతున్నారు. ప్రభుత్వం నుండి తమకు న్యాయం జరిగేంత వరకు సమ్మె కొనసాగుతుందని వారు హెచ్చరించారు. అనంతరం వంటా వార్పు చేసుకొని రోడ్డుపై బైఠాయించి బోజనాలు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ కరీంనగర్ జిల్లా జేయేసీ చైర్మన్ నలువాల మల్లేశం, జేయేసీ జనరల్ సెక్రటరీ కిన్నెర కొమురయ్య, చిగురుమామిడి మండల అధ్యక్షుడు కూన రాజేందర్, ఉపాధ్యక్షుడు నారాయణపురం రాజు, జేయేసీ కోచైర్మన్ అందె రవీందర్, వీఆర్ఏలు స్వాతి, విజయ, శ్రీకాంత్, అనిత, వెంకటనర్సు, రజనీకాంత్, సరస్వతి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.







## రాములోరికి వినతి పత్రం ఇస్తూ వీఆర్ఏల నిరసన



**ప్రభాతవార్త ఇల్లందకుంట:** రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు చేస్తున్న సమ్మె 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల వీఆర్ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి ఆధ్వర్యంలో అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలోని రాములవారికి వినతి పత్రం ఇస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల వీఆర్ఏ జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్ మాట్లాడుతూ 13 రోజులుగా వీఆర్ఏలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మొండి వైఖరిని అవలంభిస్తూ వీఆర్ఏల న్యాయమైన డిమాండ్ల పరిష్కార మార్గం ఆలోచించక పోవడం, కనీసం వారితో చర్చలు జరపకపోవడం చాలా బాధాకరమని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. చాలీ చాలని గౌరవ వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక పోతున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హామీలు ఇచ్చి మూడు సంవత్సరాలు దాటినా అమలుకు నోచుకోలేదని, బంగారు తెలంగాణాలో వీఆర్ఏల పరిస్థితి దుర్భరంగా తయారయిందని వాపోయారు. తమ పరిపాలన గురించి గొప్పలు చెప్పుకొనే కేసీఆర్ ప్రక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అక్కడి ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితమే ప్రమోషన్లు కల్పించి వారిలో కొంత మందికి జూనియర్ సహాయకులుగా, సీనియర్ సహాయకులుగా, గిర్దావర్‌లుగాను పదోన్నతులు పొందారని, కాని తెలంగాణాలో నేటికి వీఆర్ఏలు రూ. 10,500 గౌరవ వేతనంతోనే జీవనం కొనసాగిస్తున్నారని తమ గోడును తెలిపారు. కావున ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వేడుకుంటూ శ్రీ సీతారామచంద్రస్వామికి వినతిపత్రం అందజేస్తూ నిరసన తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల ప్రధాన కార్యదర్శి బైరుమల్ల సంపత్, కోశాధికారి దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, ఇతర వీఆర్ఏలు పాల్గొన్నారు.

# పోడు భూముల హక్కులు సాధించే వరకు పోరాటం

## - సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ ఎదుట బైఠాయింపు
## - మండల కేంద్రంలో భారీ ర్యాలీ - తహసీల్దార్‌కు వినతి



**కోనరావుపేట,ప్రభాతవార్త:** 30 ఏళ్లుగా పోడు భూముల కోసం చేస్తున్న ఆందోళన ఉధృతం చేయడంతో పాటు హక్కు పత్రాలు సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని భారత కమ్యూనిస్ట్(మార్కిస్ట్) రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి ముషం రమేష్,జిల్లా కమిటీ సభ్యులు ఎరవెల్లి నాగరాజు అన్నారు.శనివారం సీఎంపీ పార్టీ ఆధ్వర్యంలో మరిమడ్లలో చేస్తున్న పోడు భూముల కోసం పోరాటం చేస్తున్న దళిత మహిళలకు మద్దతుగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించారు.అంతకుముందుకు బస్టాండ్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ర్యాలీగా వచ్చి కార్యాలయం ఎదట బైఠాయించి,తమ న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వం తిరిగి లాక్కునే ప్రయత్నం చేయడం అన్యామన్నారు. పోడు భూముల్లో అటవీశాఖ అధికారులు ప్లాంటేషన్ పేరిట మొక్క నాటుతూ పోడు రైతుల పొట్ట కొడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. పోడు భూముల్లో మొక్కలు పెట్టొద్దని ప్రదేయపడితే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.దళితులను భయభ్రాంతులకు అధికారులు గురిచేయడం సరికాదన్నారు. గతయేడాది మంత్రి కేటీఆర్ పోడు రైతులకు పట్టాలు ప్రభుత్వం ఇస్తుందనీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాలతో గ్రామ సభలు పెట్టి పోడు రైతుల నుంచి దరఖాస్తులు సైతం స్వీకరించి, మరిచిపోయారని అన్నారు. గ్రామాల్లో పోడు భూములను నిర్ధారించేందుకు కమిటీలను సైతం వేసి, పోడు రైతులు ఇబ్బందులు పెట్టడం ఎంత వరకు న్యాయమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోడు రైతులకు భూముల పై హక్కు పత్రాలను అందజేయాలన్నారు. లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.అనంతరం తహసీల్దార్‌కు పోడు రైతుల పక్షాన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జవ్వాజి విమల, మల్లారపు అరుణకుమార్,మల్లారపు ప్రశాంత్, సూరం పద్మ, లంబాడి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్‌నాయక్,రాము, పల్లి శ్రీకాంత్, నర్సయ్య, దిలీప్, పోడు భూముల దళిత మహిళలు పాల్గొన్నారు.





## తొలిదశ,మలిదశలో పోరాడిన మహనీయుడు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** తెలంగాణ తొలిదశ,మలిదశ ఉద్యమంలో పోరాడిన మహనీయుడు ప్రొపెసర్ జయశంకర్ అని టిఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు తోట ఆగయ్య అన్నారు.శనివారం జయశంకర్ జయంతి సందర్భంగా గాంధిచౌక్‌లో టిఆర్ఎస్ అధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు ఆర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ సాద్యమవుతుందని కెసిఆర్ వెంటనే ఉద్యమంలో సలహాదారుడిగా,మార్గదర్శిగా ఉంటు నీళ్లు,నియామకాలు,నిదులు ప్రధాన అంశాలుగా అనేకమైన రచనల ద్వారా తన ప్రసంగాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించిన నాయకుడు అని కొనయాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పట్టణ అద్యక్షుడు చక్రపాణి, రైతుసమన్వయ సమిత అధ్యక్షుడు గడ్డం నర్సయ్య,జిల్లా గంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య,మాన్య రవి,కొమిరే సంజీవ్,కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ వాసికి ఓయూలో గోల్డ్ మెడల్



**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన బోధన గట్టయ్య కూతరు ప్రత్యూష ఓయూలో గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఓయూ స్నాతకోత్సవంలో గవర్నర్ తమిళసై చేతుల మీదుగా గోల్డ్ మెడల్‌ను ప్రత్యూష అందుకున్నారు. ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన స్నాతకోత్సవంలో ఎంఎ సోషలాజీలో ప్రత్యూష గోల్డ్ మెడల్ సాధించారు. మండల కేంద్రానికి చెందిన ప్రత్యూషకు గోల్డ్ మెడల్ రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సివి రమణ ఉన్నారు.

# ఎవరైనా మోసపూరిత ప్రయత్నాలు చేస్తే జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలి

## - రామగుండం ఇన్‌ఛార్జి పోలీస్ కమీషన ర్ వి.సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఎవరైనా మోసపూరిత ప్రయత్నాలు చేస్తే జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని రామగుండం ఇన్‌ఛార్జి పోలీస్ కమీషన ర్ వి.సత్యనారాయణ హెచ్చరించారు. కమీషనరేట్ పరిధిలో 24 కేంద్రాల వద్ద సిఆర్‌పిసి 144 సెక్షన్ విధించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ పోలీసు శాఖ ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 6 అర్ధరాత్రి నుంచి 7 అర్ధరాత్రి వరకు అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్నెట్ సెంటర్స్, చుట్టూ పక్కల లౌడ్ స్పీకర్లు మూసివేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద 100 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సమయాని కంటే గంట ముందుగానే రావాలని సూచించారు. మానసికంగా ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. డబ్బిస్తే ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం ఇప్పిస్తాం అనగానే నిరుద్యోగులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీ దాక వ్యాప్తి చేయడంలో జయశంకర్ పాత్ర మరువలేనిదన్నారు. విద్యార్థి దశ నుండే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల పట్ల అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారని, 1952లో నాన్ ముల్కీ సాంబార్ ఇడ్లీ గో బ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రచించారని తెలిపారు. తన జీవితాన్ని తెలంగాణ కోసమే అంకితం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ కలలు గన్న బంగారు తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ప్రొఫెసర్ జయశంకర్ మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శా ్యమ్‌సుందర్‌రావు, పాలకవర్గం సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి, కళ్యాణలక్ష్మీ చెక్కుల అందజేత



**రాయికల్, ప్రభాతవార్త:** పట్టణంతో పాటూ మండలంలోని 55మంది లబ్దిదారులకు సీయం సహాయ నిధి, 62మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబాకర్ చెక్కులు మంజూరీ కాగా అట్టి చెక్కులను జగిత్యాల ఎమెల్యే సంజయ్‌కుమార్ శనివారం అందజేశారు. జగిత్యాల ఎమెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ స్థానిక పద్మశాల ఈసంఘ భవనంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిదశ ఉద్యమం నుండి మలిదవ ఉద్యమం వరకు తెలంగాణ కోసం పోరాడిన మహానుభావుడన్నారు. అనంతరం మండలంలోని వస్తాపూర్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఉప సర్పంచ్ ముజాహిద్, తిరుపతి, నడిపి రాజంలతో పాటూ 30మంది నాయకులు ఎమెల్యే ఆధ్వర్యంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్‌నాయక్, జడ్పీటీసీ అశ్వినిజాదవ్, మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఫాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, కార్యదర్శి తలారి రాజేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు. ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపిక

**తిమ్మాపూర్,ప్రభాతవార్త :** ఇటీవల కరీంనగర్‌లో జిల్లాస్థాయి సాయి మానేరు స్కూల్ జూడో పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో నేదునూరు గొల్లపల్లి రేణిగుంట క్రీడాకారులు శివసాయి, శ్రీధర్, సుమన్, హరాష్, రేణుక, రజిత, అఖిల వీరు హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు జూడో కోచ్ ఎలగందుల శ్రీనివాస్ తెలిపారు. వీరిని తిమ్మాపూర్ మండలం ఎస్సై ప్రమోద్‌రెడ్డి హైదరాబాదులో ఈ రోజు,రేపు రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభింనదించడం జరిగింది. ఎస్సై మాట్లాడుతూ జూడో ఎంతో క్రమశిక్షణ కూడా ఇది ఫిజికల్ గా, సర్టిఫికెట్ కూడా ఉపయోగపడుతుంది. తిమ్మాపూర్ మండలానికి మూడు గ్రామాలకు సంబందించిన నేదునూరు గొల్లపల్లి రేణిగుంట రాష్ట్రస్థాయి పోటీలలో క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. జూడో శిక్షణ ఇచ్చినటువంటి కోచ్ ఎలగందుల శ్రీనివాసుని కూడా అభినందించారు.



# మల్యాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**మల్యాల, ప్రభాత వార్త:**

తెలంగాణ సృష్టికర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కమిటిలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతేకాకుండా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద విశ్వకర్మ సంఘం నాయకులు జయశంకర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ఏఎంసి ఉపాధ్యక్షులు ఆసం శివ, పోతారం సింగిల్ విండో చైర్మన్ సాగర రావు, నాయకులు మునుగూరి రాకేష్, మాజీ ఎంపిటిసి చిన్న దుర్గయ్య, గుడిసె రవి, జోగినిపల్లి శ్రీనివాస్, ఎండి. రియాజ్, నవీన్, చందు, శేఖర్, విశ్వకర్మ సంఘం నాయకులు బాసోజి గోవర్ధన్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

**-- గురుకుల పాఠశాలలో ఘనంగా జయంతి వేడుకలు...**

తాటిపల్లి బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో ఆచార్య జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, విద్య కమిటి సభ్యులు పాల్గొన్నారు.



## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**

స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ముందస్తు స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా చిన్నారులు స్వయంగా తయారు చేసిన చేతి బ్యాండ్స్‌ను వారి స్నేహితులకు కట్టి, గ్రీటింగ్ కార్డ్స్ అందజేసి ముందస్తు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద రావు అందరికి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, వియుయం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు సంజయ్ భట్టాచార్జీ, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, శ్రీలత, లక్ష్మి దీప్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రభుత్వంలోనే దళితులకు ఆత్మగౌరవం

### రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

తెలంగాణ ప్రభుత్వంలోనే దళితులకు ఆత్మ గౌరవం దక్కిందని రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో నరుకుట అన్నపూర్ణ రమేష్‌కు దళిత బంధు పథకం ద్వారా మంజూరైనా ఫ్లెక్స్ ప్రింటర్ మెషీన్ షాపును రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత దుర్గా ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, పొనగంటి మల్లయ్య, దళిత సంఘాల నాయకులు, మొలుగూరి వసంత్, మంద రాజేష్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**శంకరపట్నం, ప్రభాత వార్త:**


తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను శంకరపట్నం మండలంలో ఘనంగా శనివారం నిర్వహించారు. శంకరపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారికంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరోజన, వైస్ ఎంపిపి పులికోట రమేష్, ఎంపిడివో జయశ్రీ, ఎంపిఓ బషీరుద్దీన్, సర్పంచ్ రంజీత్ రావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి గాండ్ల తిరుపతి, టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మహిపాల్, నాయకులు సతీష్ రెడ్డి, కోటిలింగం, కుమార్ యాదవ్, విశ్వ బ్రహ్మణ విశ్వకర్మల సంఘం మండల అధ్యక్షులు, కన్నాపూర్ మాజీ సర్పంచ్ తాటికొండ సదానంద చారి, ప్రసాద్ చారి, సుమన్ చారి, రమేష్, రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఓదెల మల్లన్న సన్నిధిలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం సన్నిధిలో పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ మహానీయుడు అని, తెలంగాణ రావడంలో కీలకపాత్ర పోషించారని, వారిని తెలంగాణ ప్రజలు మరువలేరని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ధర్మకర్తలు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కనికిరెడ్డి సతీష్, అరెల్లి మొండయ్య, చింతం వెంకటస్వామి, కర్రె కుమారస్వామి, దాసరి రాజమ్మ, బత్తుల రమేష్, మూడెత్తుల శ్రీనివాస్, ఈవో సదయ్య, పెద్దపల్లి బార్ అసోసియేషన్ నాయకులు, అడ్వకేట్ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఓబులాపూర్‌లో తల్లిపాల వారోత్సవాలు

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో శనివారం వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగాన్వాడీ టీచర్ దోనకంటి విజయ లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామంలో తల్లిపాల విశిష్టతపై ర్యాలీ నిర్వహించారు. పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని, పిల్లల ఆరోగ్యానికి తల్లిపాలు అమృతం లాంటిదని అన్నారు. అంతేకాకుండా చిన్నారులకు అంగాన్‌వాడీ కేంద్రంలో అక్షరభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పుష్ప, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**

శనివారం జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని స్థానిక 18వ డివిజన్ మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేటర్ సుధగోని మాధవి - కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయులు, తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ సాధన ఆశయ మూల పురుషుడు జయశంకర్

**మల్యాల, ప్రభాత వార్త:**

ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత పై ప్రపంచానికి చాటి చెప్పిన మూల పురుషుడు ప్రొఫెసర్ జయశంకర్ అని, ఆయన అడుగుజాడల్లో నడవాలని మల్యాల మండల కేంద్రంలోని సాయి శ్రీ శ్రీనివాస విద్యాలయ కరస్పాండెంట్ విశ్వనాల దయానంద్ అన్నారు. శనివారం జయశంకర్ 88వ జయంతిని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వ్యాసరచన పోటీలు, ఉపన్యాసాల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, హరీష్, మల్లేశం, జయ, సూర్య, వరలక్ష్మి, అనూషతో పాటు విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.



## కాటన్ మార్కెట్ యార్డులో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట కాటన్ మార్కెట్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 88వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహానీయునికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి నాయక్, జెయంయస్ సాబీర్ బాబ, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్‌గౌడ్ పాదయాత్ర విజయవంతం చేయాలి

**- ఎల్లా బాల్‌రెడ్డి**

**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అసమర్ధ పాలనను, చేస్తున్న దోపిడీని పాదయాత్రలో ప్రజలకు వివరిస్తాం**

**- ఎంపీటీసీ చర్లపల్లి శ్రీనివాస్**

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లా బాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆజాదికా అమృత్ ఉత్సవాలలో భాగంగా డెబ్బై అయిదు సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో కాంగ్రెస్ పార్టీ కృషిని స్వాంతత్ర్యం కోసం కాంగ్రెస్ ఫార్టీ చేసిన త్యాగాలను దేశం కోసం దేశ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన సేవలను భావితరాలకు తెలిసేలా వివరిస్తూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం సామాన్య ప్రజల జీవితాలు అస్తిత్వం కోల్పోయేలా సాగిస్తున్న నిరంకుశ పాలనను ఎండగడుతూ, పెరిగిన నిత్యావసర ధరలపై ఈ రెండు ప్రభుత్వాలు చేస్తున్న కార్పోరేట్ దోపిడీని ప్రజా క్షేత్రంలో ప్రజలకు వివరిస్తూ, స్థానిక సమస్యలపై పాలకులను నిలదీసేలా ప్రజలను చైతన్యపర్చడానికి, మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఈ నెల 9వ తేదీన గంభీరావుపేట నుండి ఎల్కతుర్తి వరకు చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు ప్రజలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఎంపీటీసీ చర్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న దోపిడిని ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించడానికి పాదయాత్రలో ముస్తాబాద్ మండలం నుండి పెద్ద ఎత్తున, రైతులు, మహిళలు, నిరుద్యగులు, యువకులు పార్టీ కార్యకర్తలు పాల్గొనే విధంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు గజ్జెల రాజు, ఉచ్చిడి బాలరెడ్డి, మాదాసు అనిల్, కుమార్, కేకే యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఆరుట్ల మహేష్‌రెడ్డి, బాలరాజు, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు సారుగు రాఖేష్, సద్ది మధు తదితరులు పాల్గొన్నారు.



# పొన్నం ప్రభాకర్‌గౌడ్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం చేయాలి

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో పొన్నం ప్రభాకర్‌గౌడ్ చేపట్టిన పాదయాత్ర పోస్టర్‌ను మండల కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ ఆజాదికా అమృత్ ఉత్సవాల్లో భాగంగా 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర కీలకమన్నారు. స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలు, దేశం కోసం, దేశాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుల పాత్రను భావితరాలకు తెలిసేలా వివరిస్తూ ఈ యాత్ర కొనసాగుతుందని వివరించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, ఇటు రాష్ట్రంలో తెరాస ప్రభుత్వాలు సామాన్య ప్రజల జీవితాలు అస్తిత్వం కోల్పోయేలా సాగిస్తున్న నిరంకుశ పాలనను, పెరిగిన నిత్యావసర ధరలపై, ఈ రెండు ప్రభుత్వాలు చేస్తున్న కార్పొరేట్ దోపిడీని ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని వెల్లడించారు. ఈ నెల 9వ తేదీన గంభీరావుపేట నుండి ప్రారంభమై ఎల్కతుర్తి వరకు సాగే పాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రలో తంగళపల్లి మండలం నుండి పెద్ద ఎత్తున రైతులను, మహిళలు, నిరుద్యోగులను, యువకులను, పార్టీ కార్యకర్తలను పాల్గొనే విధంగా సన్నద్ధం చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, లింగాల భూపతి, హరికరెడ్డి, నేరెళ్ల నర్సింగం, శ్రీకాంత్‌గౌడ్, కొత్త రవి, పొన్నాల పర్శరాం, మునిగెల రాజు, చుక్క శేఖర్, బాలసాని శ్రీను, ఆరెపల్లి బాలు, ఎడమల ప్రతాపరెడ్డి, ఆసరి బాలరాజు, తక్కల రాములు, బండి పర్శరాం, గంగాధర మహిపాల్, వేల్పుల సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్

**- ఎంపీపీ పడగల మానస**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి కేటిఆర్ ఆదేశాలతో లబ్ధిదారుల నివాసానికి వెళ్లి చెక్కులను ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నేతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం అని పేర్కొన్నారు. గ్రామంలో 23 మంది లబ్ధిదారులకు 7 లక్షల రూపాయలకు పైగా చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు. ఇంత పెద్ద మొత్తంలో సీఎం సహాయనిధి నుండి డబు ్బలను మంజూరు ఏసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకారపు అనిత, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండి జగన్, టిఆర్ఎస్ సీనియర్ నేతలు పడిగల రాజు, క్యారం జగత్ కుమార్, ఎండీ హమీద్, లక్ష్మారెడ్డి, రామగౌడ్, నూలుగొండ శ్రీనివాస్, అబూబాకర్, అనిల్, మల్లికార్జున్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగా ఏర్పడ్డ తంగళపల్లి మండలానికి అన్ని మౌళిక వసతులు కల్పించాలి

**- జిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షుడు బుస్స వేణు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షుడు బుస ్స వేణు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంగళపల్లి మండల ఏర్పాటు చేసిన మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మండల ఏర్పాటు చేసిన నుండి నేటి వరకు అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. మండల కేంద్రంలో మండల స్థాయి సరిపడా మౌళిక వసతులు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్టాండ్ కూల్చివేసి, నిర్మించలేదని అన్నారు. కొత్త గ్రామపంచాయతీ లేదు, సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించలేదని, ఉన్నవి ప్రారంభించలేదన్నారు. మండల కేంద్రానికి వస్తున్న గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మంత్రి కేటిఆర్ స్పందించి ఇప్పటికైనా మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశ ంలో లింగాల భూపతి, గంగ కిష్టారెడ్డి, నేరెళ్ళ నర్సింగం, సుద్దాల కరుణా కర్, మర్రి కంటి నర్సయ్య తదితరులు



# ఘనంగా జయశంకర్ జయంతి

*రుద్రంగి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాన్ని కొనసాగించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను రుద్రంగి మండలంలోని వివిధ ప్రాంతాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం, ఎంపీపీ కార్యాలయం, రుద్రంగి, మానాల గ్రామపంచాయతీ కార్యాలయం తదితర కార్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. రుద్రంగి ఎంపీపీ గంగం స్వరూపారాణి మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా మేధావులను ఏకం చేసి తెలంగాణ మళిదశ ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ యువతను ప్రోత ్సహించి రాష్ట్ర సాధన కోసం జయశంకర్ ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. రాష్ట్రం ఏర్పడే సమయంలో ఆయన లేకపోవడం బాధాకరమన్నారు. జయశంకర్ కలలుగన్న బంగారు తెలంగాణ యువత కృషిచేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో శంకర్ నాయక్, సర్పంచ్ ప్రభలత, మానస తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ సార్ సేవలు మరువలేము

**- ఎంపీపీ జనగామ శరత్‌రావు**

**- తెలంగాణ ప్రజలు స్వరాష్ట్ర ఫలాలను అందుకుంటున్నప్పుడు ప్రొఫెసర్ మన మధ్య లేకపోవడం బాధాకరం**

**- జడ్పీటీసీ గుండం నర్సయ్య**

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తెలంగాణ కోసం జయశంకర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పిటిసి గుండం నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ ఫలాలను ప్రజలు అనుభవిస్తున్నప్పుడు ప్రొఫెసర్ జయశంకర్ మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, టిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, మండల కోఆప్షన్ సభ్యుడు శాదుల్ పాషా, కంచం నర్సింలు, టిఆర్ఎస్ పట్టణశాఖ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, ప్యారం నర్సయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి మృతిపై విచారం వ్యక్తం చేసిన రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

టిఆర్ఎస్ నాయకుడు బచ్చెపల్లి తిరుపతి మృతి చెందడం కుటుంబానికి, పార్టీకి తీరని లోటని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన తంగళపల్లి మండలంలోని జిల్లెళ్ల గ్రామానికి వెళ్లి తిరుపతి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా తిరుపతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, చిన్నలింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులతో పోలీసుల దౌర్జన్యం

**✷ బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ ✷ ప్రశాంతంగా కొనసాగిన జిల్లా బంద్**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి ఎస్ఓసీ ఇవ్వకుండా కాల యాపన చేస్తూ ఎయిర్ పోర్ట్ నిర్మాణాన్ని అడ్డుకుంటున్న టీఆర్ఎస్ వైఖరికి నిరసనగా బీజేపీ చేపట్టిన శనివారం బంద్ విజయవంతమైంది. వ్యాపారులు, విద్యాసంస్థలు, రవాణా సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలిపారు. ఈబంద్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ పర్యవేక్షించారు. ప్రశాంతంగా కొనసాగుతున్న బంద్‌ను అడ్డుకునేందుకు టీఆర్ఎస్ ప్రేరేపిత పోలీసులు బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేశారు. పోలీసులకు నాయకులకు మధ్య తీవ్ర వాగ్వివాదం నెలకొంది. పాయల శంకర్‌ను నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం పాయల శంకర్ మాట్లాడుతూ 2015లో నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు ఎన్ఓసీ ఇవ్వమని ఉత్తరాలు రాసిన ఎక్కడ బీజేపీకి క్రేడిట్ మంచి పేరు వస్తుందోనన్న ఉద్దేశంతో కేసీఆర్ స్పందించలేదన్నారు. ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం జరిగితే జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇప్పటికైనా నాయకులు స్పందించి ఎన్ఓసీ ఇప్పించేలా కృషి చేయాలన్నారు. లేని పక్షంల ఈ పోరాటం ఇంతటితో ఆగదన్నారు. ఎమ్మెల్యేల ఇంటి ముట్టడితో మొదలె ప్రగతి భవన్ వరక వెళ్తుందన్నారు. ఈకార్యక్రమంలో లాలామున్న, జోగురవి, దినేష్ మటోలియ లోక ప్రవీణ్‌రెడ్డి, జీవి రమణ, సుమ రవి, ఆకుల ప్రవీణ్, రాళ్లబండి మహేందర్ పాల్గొన్నారు.





రాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

ప్రొఫెసర్ జయశంకం జయంతిని తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావు హాజరయ్యారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆయన ఒక చరిత్ర ఆయ నను తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. అనంతరం అదే గ్రామంలో పార్కును సందర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొట్టే వెంకటమ్మ, కిరణ్, ఉప సర్పంచ్ ప్రశాంత్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, రైతు బంధు గ్రామ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి చింతలపల్లి దేవారెడ్డి పాల్గొన్నారు.

**నేరడిగొండ:** మండలంలోని వడూర్ గ్రామంలో సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం కేక్ కట్ చేశారు. అలాగే ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు.

**ఎంఆర్ఓ కార్యాలయంలో....**

మండల కేంద్రంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎంఆర్ఓ పవన్ చంద్ర, ఎంపీపీ రాథో



డ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, అగ్రికల్చ ర్ ఎక్స్ చైర్మన్ నానాన్‌కింగ్ పాల్గొన్నారు.

**ఉట్నూర్, ప్రభాతవార్త**

ఉట్నూర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మండల ఎంపీపీ పంద్రా జయవంత్‌రావు, ఏపీఓ రజినీకాంత్, మండల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ పలు గ్రామ పంచాయతీల్లో పర్యటించారు. అనంతరం అచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా గంగాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై గ్రామంలో తిరుగుతూ ప్రచారం చేశారు. శానిటేషన్ వివరాలను అడిగి తెలుసకున్నారు. మొక్కలను బాగా పెంచుతునందుకు గ్రామ పంచాయతీ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో దుర్వా రేణుక బాయి శంభు, ఎంపీటీసీ కోరింగ రాణి, లక్కారం ఉప సర్పంచ్ కోల సత్తన్న, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సెడ్మికి సీతారాం, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ పాల్గొన్నారు.

**సిరికొండ, ప్రభాతవార్త**

తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను సిరికొండ మండల కేంద్రంలో టీఆర్ఎస నాయకులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈమేరకు శనివారం టీఆర్ఎస్ కార్యాలయంలో మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు గోర్భండ్ బాలాజీ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అభిర్భవించేందుకు కృషి చేని మహావ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కీర్తించారు. తెలంగాణ రాష్ర ఏర్పడేందుకు ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బషీర్, అశోక్, రాజన్న, రాములు, గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



నేరడిగొండ ఎంఆర్ఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు



# ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు బీజేపీపై పోరాటం ఆగదు

- ఎమ్మార్పీఎస్ జిల్లాకన్వీనర్ అరెల్లి మల్లేష్ మాదిగ

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

బీజేపీ మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని ప్రధానమైన డిమాండ్‌లతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు ప్రారంభమ్యాయి. ఈ యొక్క దీక్షల ప్రస్తుత వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిసే వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈదీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గైక్వాడ్ సూర్యకాంత్ మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదరి బడుగు గంగయ్య మాదిగ రామంచ లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు పుల్లూరి ప్రణయ్ మాదిగ, కుంటాల వికాస్ మాదిగ పాల్గొన్నారు. అనంతరం తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుల గొడం గణేష్ అరుణ్ తదితరులు మద్దతు తెలిపారు.



# ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**బోథ్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మంగళవారం నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్స వాన్ని ఆయాగ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తుడుందెబ్బ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ అధ్యక్షులు కుర్మే రాజన్న, సెక్రటరీ దుర్వ విశ్వేశ్వర్‌రావ్, సర్మేడి అడెం భీంరావు, జిల్లా ఉపాధ్యక్షుడు రామెల్లి భోజన్న, సలహాదారుడు పంద్రం శంకర్, నక్కల వాడ సర్పంచ్ విజయ్, ఎంపీటీసీ జుగాది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎంపీ పరామర్శ

**బోథ్, ప్రభాతవార్త**



మండలంలోని ధన్నూర్ గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ రవీందర్ ఇటీవలే మృతి చెందాడు. ఈవిషయం తెలుసుకున్న మాజీ ఎంపీ గొడం నగేష్ శనివారం బాధిత కుటుంబాన్ని పరా మర్శించారు. అనంతరం ప్రగాడ సానుభూతి తెలిపారు. వీరితో పాటు పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అప్క కిషన్, ఎంపీటీసీలు జగన్, రమణ, శ్రీనివాస్, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి

**ముధోల్, ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయంలో పాటు వ్యవసాయ పరిశోధన స్థానం, పాఠశాలలు, కళాశాలల్లో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫేసర్ జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి ఎమ్మెల్యే జి. విఠల్‌రెడ్డి, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయశంకర్ సార్ చూపిన బాటలో పయనిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వీరన్న, విజయ్‌కుమార్, డాక్టర్ కార్తికన, తహసీల్దార్ శ్యాంసుందర్, ఎంపిడిఓ సురేష్‌బాబు, ప్రజా ప్రతినిధులు, నాయకులు , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

మండలంలో తెలంగాణ జాతి పిత ప్రొఫేసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మ ండల పరిషత్‌లో ఎంపిపి అడ్వల పద్మ రమేష్ సహకార జూనియన్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆయా గ్రామ పంచాయతీల్లో, పాఠశాలల్లో మరియు మండలంలోని వీఆర్ఏ సంఘం సభ్యులు అందరూ ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అడ్వల పద్మ రమేష్, జడ్పిటిసి ఒస రాజేశ్వర్, తెరాస జిల్లా కార్యదర్శి అడ్వల రమేష్, ఎంపిడిఓ శేఖర్, ఎంపిడిఓ నసిరుద్దీన్, కళాశాల ప్రిన్సిపాల్ మహిపాల్, అధ్యాపకులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నివాళుల ర్పిస్తున్న దృశ్యం



## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ముధోల్, ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో క్యాంపు కార్యాలయంలో శనివారం రోజున ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలను ప్రజా ప్రతినిధులు, నాయకుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్‌చేశారు. ప్రజా ప్రతినిధులు , నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఎమ్మెల్యేలు జన్మదిన శుభాకాంక్షలు తెలిలి స్వీట్లు తినిపించారు. శ్రీ సరస్వతి దేవాలయం అర్చకులు సంజీవ్ మహరాజ్‌తో పాటు వేద పండితుల ఆధ్వర్యంలో ఆశీర్వదించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు. నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావడంతో క్యాంపు కార్యాలయంలో కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న నర్సాగౌడ్

## గౌడ కులస్థుల హక్కుల సాధనకై పోరాడుదాం

**- మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్**

**ముధోల్, ప్రభాతవార్త**

గౌడ కులస్థుల హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడుదామని మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన ముధోల్‌లో డిలక్స్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన డివిజన్ స్థాయి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ కులస్థుల కొరకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రూ. 5 వేల కోట్ల నిధులు కేటాయించారని డిమాండ్ చేశారు. అదే విధంగా గౌడ కులస్థులు రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. అక్టోబర్ 1 నుండి గౌడ కులస్థులు కల్లు ధరలను పెంచనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో గౌడ కులస్థులను సాంఘీక బహిష్కరణ చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో గౌడ కులస్థులకు టికెట్ కేటాయించాలని ప్రధాన పార్టీలకు డిమాండ్ చేశారు. గౌడ కులస్థులు ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ బూర మల్సూర్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ కొండాపురం బాలరాజు గౌడ్, రాష్ట్ర నాయకులు కొండగోని రవీందర్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు మురళి గౌడ్, నర్సాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, అంజిగౌడ్, సభ్యుడు తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహార స్వీకరణే సరియైన ఆరోగ్యానికి ఆలంభన

**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

సమతుల్య ఆహార స్వీకరణే సరియైన ఆరోగ్యానికి ఆలంభన అని అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది తెలిపారు. మండలంలోని మునిపెల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా గల అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ వారోత్సవాలకు హాజరైన మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపారు. తల్లిపాలు పసిబిడలకు అమృతం లాంటిదని, దీని వలన రోగ నిరోధక శక్తి పెరిగి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పోషక విలువలు గల ఆకు కూరలు, కూరగాయాలు, గుండ్లు, పాలు, పండ్లు, తదితర వాటి గురించి వివరించారు. శారీరక, మానిసిక ఎదుగుదల సక్రమంగా జరగాలంటే సమతుల ఆహారం తప్పనిసరిగా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం యాస్మీనన, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు జి. సుజాత, జి. ఇందిర, మహిళలు పాల్గొన్నారు.



## నాటిన మొక్కలతో జిల్లా ఎస్పీ సెల్ఫీ..

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంగారెడ్డి ఎస్పీ ఎం. రమణకుమార్ చేసిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్వీకరించి ఇందులో భాగంగా శనివారం ఆదిలాబాద్ ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీసు ముఖ్య కార్యాలయంలో మొక్కలు నాటి గ్రీన్ ఇండియా చాలెంజ్‌ను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఉమేందర్ ఎం. విజయ్‌కుమార్, రిజార్వ్ ఇన్స్‌పెక్టర్ వెంకటి, ఎం.శ్రీపాల్, ఎం.వంశీకృష్ణ పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త






## నేడు బాసర ట్రిపుల్ ఐటిని సందర్శించనున్న గవర్నర్

**ముధోల్, ప్రభాతవార్త**

నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్‌ఐటిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ శనివారం అర్ధరాత్రి హైదరాబాద్ నుండి బయల్దేరి ఆదివారి తెల్లవారు జామున బాసర ట్రిపుల్‌ఐటిలోని గెస్ట్‌హౌజ్‌లో బస చేయనున్నారు. అక్కడి నుండి ఉదయం బాసరలోని సరస్వతి అమ్మవారిని దర్శించుకోనున్నారు. ఉదయం బాసర ట్రిపుల్‌ఐటి విద్యార్థులతో కలిసి బ్రేక్‌పాస్ట్ చేయనున్నారు. ఉదయం 10 గంటలకు విద్యార్థులు మరియు కళాశాల ఉపాధ్యాయ బృందంతో మాట్లాడనున్నారు. గత నెల నుండి నిరంతరంగా ధర్నాలు చేస్తున్న ట్రిపుల్‌ఐటి బాసర విద్యార్థుల సమస్యలు గవర్నర్ పర్యటనలో ఇకనైనా పరిష్కారం అవుతాయేమోనని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆశిస్తున్నారు. ఇటీవలే రాజ్ భవన్‌లో గవర్నర్‌కు కలిసిన ట్రిపుల్‌ఐటి బాసర విద్యార్థులు వారి సమస్యలను పరిష్కరించాలని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన గవర్నర్ క్షేత్రస్తాయికి వెళ్లి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకోనున్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఖానాపూర్‌రూరల్, ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన తమ చిన్ననాటి మిత్రుడు పురుషోత్తం ఇటీవల అనారోగ్య కారణంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు 2001-02 ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రుల సహకారంతో రూ. 22 వేలను ఆర్థిక సహాయంగా పురుషోత్తం భార్య రాధకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇద్దరి పిల్లలను ఎలాంటి అటంకం కాకుండా ఉన్నత చదువులను అభ్యసించాలన్నారు. ఇక ముందు కుటుంబానికి ఎలాంటి సహాయ కావాలన్న చేస్తామని భరోసా కల్పించారు. తమ పిల్లల చదువుల కొరకు ఈ డబ్బులను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దివాకర్, రాజు, దాసరి కృష్ణమూర్తి,రాజేశ్వర్, నరేందర్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**ఖానాపూర్‌రూరల్, ప్రభాతవార్త**

మండలంలోని ఎర్వచింతల్, చామన్‌పల్లి, కొలంగూడ అంగన్‌వాడి కేంద్రాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలే రక్ష అని, ఇది పూర్తిస్థాయి పోషకాలతో శ్రేయస్కరం అన్నారు.ప్రతీ ఒక్కరు బిడ్డకు తల్లిపాలు తప్పనిసరిగా తాగించాలని, చాలా మంది మహిళలు డబ్బా పాలను తాగిస్తున్నారని దాని వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని అందుకే తల్లిపాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తల్లిపాలే పిల్లలకు అసలైన ఔషదమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొడారి గోపాల్, వైస్ ఎంపిపి వాల్‌సింగ్, ఏఎన్ఎం చంద్రకళ, అంగన్‌వాడీ టీచర్లు నర్సమ్మ, కవిత, శారద, ఆశా కార్యకర్తలు లత, పద్మ,ఆయాలు పాల్గొన్నారు.



మంచిర్యాల వార్త

# బీజేపీ నాయకుల మాటలన్నీ అబద్ధాలే..

ఆదిలాబాద్, ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగురామన్న

కనీస విషయ పరిజ్ఞానం లేకుండా బీజేపీ నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారని, ఎయిర్ పోర్ట్ విషయంలో ఆ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదని ఎమ్మెల్యే జోగురామన్న స్పష్టం చేశారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం కేవలం ఉచిత సలహాలు మాత్రమే ఇస్తోందన్నారు. కేంద్రం పరిధిలోని ఎయిర్‌ఫోర్సు విభాగం ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన ఎన్‌ఓసీ ఇస్తుందని, రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్‌ఓసీకి ఎటువంటి సంబంధం లేకపోయినా రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాసిన లేఖలోనూ ఎన్‌ఓసీ ప్రస్తావన తీసుకురాలేదని పేర్కొన్నారు. ఇందులో కేంద్రం చేసిందేమి లేదని ధ్వజమెత్తారు. జిల్లా బంద్ పిలుపు ద్వారా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వ్యాపార వర్గాలకు తీవ్ర నష్టం కలిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, ఎంపీపీ మార్కెట్ గోవర్ధన్ పాల్గొన్నారు.

## సింగరేణి స్థలం కబ్జా...

✷ పట్టించుకోని అధికారులు

నస్పూర్, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ ఏరియాలోని కృష్ణా కాలనీ ప్రాంతంలో సింగరేణి స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్నా సింగరేణి అధికారులు పట్టించుకోవడం లేదని నస్పూర్ మండల బిజెపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరికొండ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌హెచ్ 363 ప్రక్కన గతంలో భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేయగా సింగరేణి అధికారులకు ఫిర్యాదు చేయగా ఆపి, మళ్ళీ కట్టడాలు చేపట్టారని ఏరియా స్థాయి సింగరేణి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేని యెడల సింగరేణి డెరెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



## సిరికొండలో బంద్ విజయవంతం

సిరికొండ, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో విమానాశ్రయం నిర్మాణ జాప్యంతో తెలంగాణ రాష్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు పాయల శంకర్ శనివారం ఆదిలాబాద్ జిల్లా బంద్‌కు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా సిరికొండ మండల బీజేఎ అధ్యక్షుడు అమోల్ ఆధ్వర్యంలో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో బైక్‌లపై తిరుగుతూ వాణిజ్య వాపార దుకాణాలను మూసి వేయించారు. బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హస్సేన్, హుస్సేన్‌లను దర్శించుకున్న ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త

మొహరం పండుగ అంటే రుయ్యాడి అని అంటారు. కోరుకున్న కోరికలు నెరవేరుస్తాయని ప్రజలు హస్సేన్, హుస్సేన్‌లను నమ్ముతారని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు మొహర పండుగల భాగంగా శనివారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సవర్లను దర్శించుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజ నిర్వహించారు. బోథ్ నియోజక వర్గం ప్రజలందర సుఖ సంతోషాలత చల్లగా ఉండాలని హస్సేన్ హుస్సేన్ దర్శించుకొని మొక్కుకున్నారు. బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్, కన్వీనర్ తోట వెంకటేష్, దేవస్థానం కమిటీ చైర్మన్ మోతే శ్రీనివాస్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయ ఆవరణంలో శనివారం ప్రొఫేసర్ జయశంకర్ సార్ 88వ జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాచ్‌పాయిలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నీళ్లు, నిధులు, నియామకాలు, బంగారు తెలంగాణ తోనే సాధ్యమని, ఉద్యమానికి రూపకల్పన చేశారని, జయశంకర్ సార్ ఆశించినట్లుగానే స్వయం పాలనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రొఫేసర్ జయశంకర్ స్ఫూర్తితో బంగారు తెలంగాన సాధనకు అందరూ కృషిచేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సురేష్, సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

## గర్భిణీలు సాధారణ డెలివరీకి మక్కువ చూపాలి

బోథ్, ప్రభాతవార్త

గర్భిణీలు సాధారణ డెలివరీకి మక్కువ చూపాలని సర్పంచ్ సురేందర్ అన్నారు. మండల కేంద్రంలోని న్యూ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో ఆరోగ్యం, పోషకాహారంపై పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళా డెలివరీకి ప్రభుత్వ ఆస్పత్రిని సంప్రదించాలని అన్నారు. తద్వారా సాధారణ డెలివరీకి ఆస్కారం ఉంటుందని, ప్రయివేట్ ఆస్పత్రుల్లో సిజెరిన్ చేయడం ద్వారా ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిల్లో డెలివరీ చేయించుకున్న మహిళలకు కేసీఆర్ కిట్ అందజేస్తారని, నవజాతి శిశువుకు అవసరమైన అన్ని అంశాలను అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా పుట్టిన గంట లోపే పిల్లలకు ముర్రు పాలు తాపాలని సూచించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు షేక్ షాకీర్, లక్ష్మీ రాకేష్, సత్యనారాయణ, ఏఎన్ఎం సుమంగళ, ఏడ్ల్యా శాంత, మహిళలు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

బోథ్, ప్రభాతవార్త




ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎయిర్ ఫోర్టు ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని పాఠశాలలు బంద్ విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ గొర్ల నరేందర్ యాదవ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేస్తే జిల్లా ప్రజలు హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## ఆహ్వాన పత్రిక అందజేత

జైనథ్, ప్రభాతవార్త

ఉట్నూర్ కేంద్రంలో ఆదివాసీ భవనంలో ఈనెల 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి హాజరు కావాలని శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ నిర్వహణ కమిటీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ నగేష్‌ను కలిశారు. అనంతరం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు మెస్రం దుర్గు, పుర్క బాపురావు, మెస్రం శేషనారాయణ పాల్గొన్నారు.

## ఎల్చల దత్తాత్రేయకు ఓయూ డాక్టరేట్ పట్టా

ఆదిలాబాద్, ప్రభాతవార్త



ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆంగ్ల సాహిత్యంలో పరిశోధన చేసిన ఎల్చల దత్తాత్రేయ డాక్టరేట్ పొందినట్లుగా ఓయూ పత్రిక ప్రకటన విడుదల చేసింది. ఆదిలాబాద్‌జిల్లాలోని తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన ఎల్చల భూదేవి-శివయ్య దంపతుల నాలుగో కుమారుడైన ఎల్చల దత్తాత్రేయకు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంగ్ల సాహిత్యంలో అత్యున్నతమైన డాక్టరేట్‌ను ఓయూ పరీక్షల విభాగం ప్రకటించింది. ఓయూ 82వ స్నాతకోత్సవంలో భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందరాజన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. డాక్టరేట్ పొందిన దత్తాత్రేయను ఓయూ అధ్యాపకులు, ఉద్యోగులు, మిత్రులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## ప్రజా సమస్యలపై మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

✷ సిపిఐ నాయకులు

నస్పూర్, ప్రభాతవార్త

నస్పూర్ మున్సిపాలిటి పరిధిలోని ప్రజా సమస్యలపై మున్సిపాల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నగేష్, మండల కార్యదర్శి జోగుల మల్లయ్యలు తెలిపారు. శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో పెన్షన్లు సక్రమంగా ఇవ్వకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పెన్షన్లు బ్యాంక్ ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని అనేక సమస్యలు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చినా పరిష్కారం కావడం లేదని, ఈ నెల 8న ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డిపట్ల రవి, మొగిలి లక్ష్మణ్, కోడి వెంకటేశం, తీగల కొమురయ్య, లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఆదివాసీలను అటవీ ప్రాంతం నుంచి గెంటివేసే ప్రయత్నం

నస్పూర్, ప్రభాతవార్త

ఆదివాసీలను అటవీ ప్రాంతం నుండి గెంటివేసే ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తుందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుడిమెత తిరుపతి తెలిపారు. శనివారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఈ గడ్డ మీద పుట్టి పెరిగి జీవిస్తున్నా ఈ నేలపైనే పరాయి వాళ్ళుగా బ్రతుకుతున్నామని, భూమి, అటవీ, నీరు, సహజ వనరులపై హక్కుల్ని కోల్పోతున్నా మాకు స్వయం పాలనాధికారానికి అవకాశం కల్పించే రాజ్యాంగంలోని 5,6 షెడ్యూల్స్‌ను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఈ నెల 9న మంచిర్యాలలో నిర్వహించే ర్యాలీ, సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆదివాసీలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్వ జంగుబాయి, సోయం జంగు, పెంద్రం హనుమంతు, కొడిపె సమ్మయ్య, కోవ దేవ్‌రావు, మడే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న తుడుందెబ్బ నాయకులు

## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి శ్రేయస్కారం

కుమ్రం భీం జిల్లా ప్రతినిది, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆదివాసి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జడ్పి ఛైర్‌పర్సన్ కోవలక్ష్మి పాల్గొని కిశోర బాలికల పథకంలో భాగంగా 11 నుండి 14 ఏళ్లలోపు బడి మానేసిన వికలాంగ కిశోర బాలికలకు పోషకాహార కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బడి మానేసిన కిశోర బాలికలు తిరిగి పాఠశాలలు లేదా కళాశాలల్లో చేరాలని టైలరింగ్, బ్యూటిషియన్, కంప్యూటర్, బేకింగ్ వంటి వృత్తి విద్యా కోర్సులు నేర్చుకుని జీవితాన్ని చక్కదిద్దుకోవాలని తెలిపారు. జిల్లాకు తొలి దశలో పైలెట్ ప్రోగ్రాంలో భాగంగా 130 పోషకాహార కిట్లు వచ్చాయని, వీటి ద్వారా కిశోర బాలికలకు 3 నెలలకు సరిపడ పోశకాహారం అందుతుందని రెండో దశలో 14 నుండి 18 సంవత్సరాలలోపు రక్త హీనత బలహీనంగా ఉన్న కిశోర బాలికలకు న్యూట్రిషన్ కిట్లు వచ్చే అవకాశం ఉందని, ఇందుకు సంబంధించి కిశోర బాలికల వివరాలను సేకరించడం పూర్తియినట్లు తెలిపారు. తల్లిపాల ఆవశ్యకతను తెలుపుతూ గోడ ప్రతులు ఆవిష్కరించారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలను పట్టాలని, బిడ్డ ఆరోగ్యానికి మొదటి 6 నెలల వరకు కేవల తల్లిపాలు మాత్రమే పట్టాలని, తల్లి పాలు బిడ్డకు మొదటి టీకా వంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, జిల్లా సంక్షేమ అధికారిణి సావిత్రి, ఐసిడిఎస్ సీడిపిఓ సాదియా, పోషన్ అభియాన్ జిల్లా సమన్వయ కర్త గోపాల్, మహిళా శక్తి కేంద్ర అధికారి శారద, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ, టీచర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.





పెన్నులు పంపిణి చేస్తున్న యువకుడు

## విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణి

దహెగాం, ప్రభాతవార్త

మండలంలోని బీబ్రా గ్రామంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు బీబ్రా గ్రామానికి చెందిన రౌతు విఘ్నేష్ శనివారం తన జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, గ్రామంలోని గర్భిణి స్త్రీలకు పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్రవంతి, రాజు, గ్రామ యువత కార్తిక్, రాము, సాయి, జాఫర్, తేజ, దగడ్‌సాయి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెద్దపెల్లి కిషన్‌రావు

## వీఆర్‌ఏల నిరవధిక సమ్మెకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మద్దతు

కాగజ్‌నగర్‌రూరల్

ప్రభాతవార్త : కాగజ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా తమ డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్‌ఏలకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పెద్దపల్లి కిషన్‌రావు మద్దతు ప్రకటించారు. శనివారం సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వీఆర్‌ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హత కలిగిన వీఆర్‌ఏలకు పదోన్నతలు కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వీఆర్‌ఏల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు బాసిత్, ప్రధాన కార్యదర్శి నాగన్న, నాయకులు సందీప్‌గౌడ్, అమ్మద్, కిరణ్‌తో పాటు వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## అధికారులకు అందుబాటులో ఉండి అభివృద్ధికి సహకరించాలి

- తిర్యాని ఎంపిపి శ్రీదేవి

తిర్యాని, ప్రభాతవార్త

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలను అందిస్తూ మండల అభివృద్ధికి సహకరించాలని తిర్యాని ఎంపిపి మర్సుకోల శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం తిర్యాని మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు తమ తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపిపి అధికారులను కోరారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో జెడ్పిటీసీ ఆత్రం చంద్రశేఖర్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ హన్మండ్ల జగదీష్, ఎంపిడివో సత్యనారయణ సింగ్, వ్యవసాయ అధికారి తిరుమలేశ్వర్, మండల విద్యాధికారి ఎం వెంకటేశ్వర స్వామి, ఆయా శాఖల అధికారులు, సభ్యులు పాల్గోన్నారు.



## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

తిర్యాని, ప్రభాతవార్త

తిర్యాని మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో శనివారం తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆసిఫాబాద్ మార్కెట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ హన్మండ్ల జగదీష్ మాట్లాడుతూ తెలంగాణ సాధనే ఊపిరిగా తన శ్వాస ఉన్నంతవరకు ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమించాడాని ఆయన చిరస్మరణీయుడని కొనియాడారు. ఆయన ఆశయసాధన కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం తిర్యాని మండలంలోని లబ్దిదారులకు మంజూరయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తిర్యాని ఎంపిపి మర్సుకోల శ్రీదేవి, జెడ్పిటీసి ఆత్రం చంద్రశేఖర్, తిర్యాని ఎంపిటిసి బుర్ర రాజ్యలక్ష్మి, పిఎస్‌సిఎస్ ఛైర్మెన్ చుంచు శ్రీనివాస్, వైస్ ఛైర్మెన్ సిహెచ్ శ్రీనివాస్, నాయకులు తాళ్ళ శ్రీనివాస్ గౌడ్, బోమ్మగోని శంకర్ గౌడ్, ముత్యం రాజయ్య, కిలిశెట్టి శంకరయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, తదితరులు పాల్గోన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ కక్షీదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆసిఫాబాద్ మండల న్యాయసేవా కమిటి ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ తెలిపారు. శనివారం నిర్వహించిన సమీక్షలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌పై న్యాయవాదులు పోలీస్ అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించుకుని లోక్ అదాలత్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దీనికి గాను న్యాయవాదులు, పోలీసులు అధికారులు కృషిచేయాలని తెలిపారు.



## రైతుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి

ప్రభాతవార్త బ్యూరో, ఉమ్మడి ఆదిలాబాద్

భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే వరకు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తామని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద పెరిగిన ధరలకు, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కొనసాగిస్తున్న ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో దోచుకోవడం తప్పా రైతులకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కోట్ల రూపాయలతో నిర్మించిన కాలేశ్వర్ ప్రాజెక్టుతో ఒక ఎకరం కూడా సాగులోకి రాలేదని, ముంపు మాత్రం లక్షల ఎకరాల్లో జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి ప్రతీ ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలని, భారీ వర్షాలకు మృతిచెందిన రైతులకు రూ. 10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్‌ను పరిష్కరించి రైతులకు న్యాయంచేసే వరకు ఆమరణ నిరాహారదీక్ష కొనసాగిస్తామని హెచ్చరించారు. రెండో రోజు దీక్షలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు సరస్వతి, అనిల్‌గౌడ్, చరణ్, వసంత్‌రావు, అనిల్‌కుమార్, గోవింద్, గణేష్, కళావతి, తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి

దహెగాం, ప్రభాతవార్త

ఎరువుల వినియోగంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏఈఓ లక్ష్మి రైతులకు సూచించారు. శనివారం కోత్మీర్ గ్రామంలో క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి పంటలో ఎకరాకు 114 కిలోల యూరియా, 40 కిలోల పొలాల్ పత్తి విత్తిన 20,40,60,80 రోజులుగా దఫాలుగా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్రలోఎప్పటికి గుర్తుండిపోయే వ్యక్తి ఆచార్య జయశంకర్

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 06, ప్రభాతవార్త :** తెలంగాణ చరిత్రలో ఎప్పటికి గుర్తుండిపోయే వ్యక్తి తెలంగాణ సిద్దాంతకర్త ఆచార్య జయశంకర్ అని జిల్లా కలెక్టర్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రొపెసర్ కొత్తపెల్లి జయశంకర్ 88వ జయంతి వేడుకలను నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్పూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా ప్రొపెసర్ జయశంకర్ నిలిచిపోయారని పెర్కొన్నారు. భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విదంగా ఆయన రాష్ట్రా సాదనకు నిర్విరామంగా కృషి చేసి తెలంగాణకు దిక్చూచిగా నిలిచారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాదన కోసం ఆయన చేసిన నిరంతర కృషిని ఆయన దృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికి మరిచిపోదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్, జిల్లా విద్యాదికారి రాదాకిషన్, జిల్లా పౌరసంబందాల అధికారి మామిండ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి త్యాగధనుల స్పూర్తిని స్మరించుకోవాలి

**- సింగరేణి ఆర్జీ 1జిఎం కల్వల నారాయణ**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి త్యాగధనుల స్పూర్తిని స్మరించుకోవాలని సింగరేణి ఆర్జీ 1జిఎం కల్వల నారాయణ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిఎం కార్యాలయంలో ఉద్యోగులకు శనివారం ఆయన జాతీయ జెండాలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆర్జీ 1 ఏరియాలో ఉన్న ఉద్యోగుల కుటుంబాలు, ప్రతి ఇంటి మీద తేదీ 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఆర్జీ 1 నాయకులు ప్రవీణ్ కుమార్, సిఎంఓఐఎ ప్రతినిధి డేవిడ్, ఎస్ఓటూజిఎం ఎం.రాంమోహన్, డిజిఎం పర్సనల్ సిహెచ్. లక్ష్మినారాయణ, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, ఏరియా సేఫ్టీ అధికారి కెవి రావు, ఏరియా ఇంజనీర్ జగన్మోహన్ రావు, ఆడిట్ అధికారి రాజం, డిజిఎం ఐఇడి ఆంజనేయులు, సర్వే అధికారి ఆంజనేయప్రసాద్, కుమార్, పర్చేస్ అధికారి శ్రీనివాస్, ఫారెస్ట్ అధికారి అభిలాష్, సీనియర్ పీవో బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్ తదితరులున్నారు.

# వజ్రోత్సవ వేడుకలను విజయంతం చేయాలి

**- 8 నుంచి 22 వరకు వేడుకలు - 11న 30 వేల మందితో ఫ్రీడం రన్**
**- జిల్లా అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్‌లాల్**



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సంధర్భాన్ని పురస్కరించుకుని చేపడుతున్న వజ్రోత్సవ వేడుకలను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జివి శ్యాం ప్రసాద్‌లాల్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వజ్రోత్సవ వేడుల ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వజ్రోత్సవాల్లో బాగంగా ఈ నెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. 8వ తేదీన ముఖ్యమంత్రి హైదరాబాద్‌లో ఉత్సవాలు ప్రారంభిస్తారని, ఇందులో జిల్లా నుంచి ఎంపిపిలు, జడ్పీటీసీలు, సర్పంచులు పాల్గొంటారని తెలిపారు. 9న జెండాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, 10న ప్రతి గ్రామ పంచాయతీ, వార్డు పరిధిలో వన మహోత్సవం కార్యక్రమం చేపట్టి ఒకే చోట కనీసం 750 చొప్పున ఆకర్షణీయమైన మొక్కలు నాటాలని ఆదేశించారు. ఆ ప్రాంతాన్ని ఫ్రీడమ్ పార్కుగా సంబోధించడం జరుగుతుందన్నారు. 11న మున్సిపల్, మండల స్థాయిలో ఫ్రీడమ్ రన్ నిర్వహించాలని, కరీంనగర్‌లో 30వేల మందితో ఫ్రీడం రన్ ఉంటుందన్నారు. 12న జాతీయ సమైక్యతా రక్షాబంధన్, 13న ఎన్‌సిసి ఎన్ఎస్ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో ర్యాలీలు నిర్వహించి మైదానాల్లో త్రివర్ణ బెలూన్లను ఎగురవేయాలన్నారు. 14న జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో జానపద కళాకారుల ప్రదర్శనలు, బాణసంచా కాల్చడం, 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, 16న అన్ని ప్రాంతాల్లో నిర్ణీత సమయంలో సామూహిక జాతీయ గీతాలాపన, కవి సమ్మేళనం, 17న జిల్లా కేంద్రంలో రక్తదాన శిబిరం, 18న ఉద్యోగులు, యువతకు ఫ్రీడమ్ రన్ పేరిట క్రీడా పోటీల నిర్వహణ, 19న అనాధ, వృద్ధాశ్రమాలు, ఆసుపత్రులు, జైళ్లలో పండ్ల పంపిణీ, 20న స్వయం సహాయక సంఘాలు, మహిళలకు రంగోలి పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 21న పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లలో ప్రత్యేక సమావేశాలు ఉంటాయన్నారు. హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో ముగింపు సంబరాలుంటాయని పేర్కొన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని స్థాయిలలో అధికారులు ఈ ఉత్సవాలను అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. 15న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసేలా ఇంటింటికీ జెండాలు పంపిణీ చేయాలని, అదే సమయంలో మువ్వన్నెల జెండా గౌరవానికి ఎక్కడా కూడా భంగం వాటిల్లకుండా ఫ్లాగ్ కోడ్ పక్కాగా అమలయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, డిఈవో జనార్దన్‌రావు, డీఎంహెచ్‌వో డాక్టర్ జువేరియా, డిపివో వీరబుచ్చయ్య, డిఆర్డీవో శ్రీలత, పిడి మెప్మా రవీందర్, డీఏవో శ్రీధర్, డిడబ్ల్యూవో పద్మావతి, డిడి హార్టికల్చర్ శ్రీనివాస్ జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజవీరు, నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులున్నారు.



# 14న రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

**కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 2022లో నిర్వహించే రోడ్ సైక్లింగ్ పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు ఎంపిక ఆగస్టు 14న నిర్వహిస్తున్నట్లు, ఆసక్తిగల వారు పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలని జిల్లా ఒలంపిక్ సైక్లింగ్ అసోసియేషన్ బాద్యులు తెలిపారు. శనివారం వావిలాపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 14న శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలో జిల్లా జట్టు ఎంపిక జరుగుతుందని, ఆసక్తి గల క్రీడాకారులు ఉదయం 7.30 గంటలకు తెలంగాణ చౌక్ నుంచి అమృత్ మహోత్సవ్ జెండా ర్యాలీలో పాల్గొని 8.30 గంటలకు యూనివర్సిటీ చేరుకుంటుందని తెలిపారు. అనంతరం ఆ ప్రాంగణంలో జిల్లా జట్టు ఎంపిక నిర్వహిస్తామని తెలిపారు. ఎంపికైన వారు కరీంనగర్‌లో సెప్టెంబర్‌లో రాష్ట్రస్థాయి జట్టు ఎంపిక పోటీలో పాల్గొంటారని, రాష్ట్ర జట్టుకు ఎంపికైన యువత అక్టోబర్ 2022లో జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రోడ్ సైక్లింగ్ జిల్లా జట్టు ఎంపికకు సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ బాయ్స్, గర్ల్స్ విభాగాల్లో విడివిడిగా ఎంపిక చేయబడుతుందన్నారు. పోటీల వివరాలు మరిన్ని తెలుసుకోవడానికి 9032762247 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. సమావేశంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు తుమ్మల రమేశ్‌రెడ్డి, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి, అధ్యక్షుడు కెప్టెన్ బుర్ర మధుసూధన్‌రెడ్డి, కార్యదర్శి సురభి వేణుగోపాల్ తదితరులున్నారు.

# ఎస్ఐ ప్రిలిమినరీ రాత పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**
**- జిల్లా కేంద్రంలో 10 సెంటర్లలో హాజరుకానున్న 2684 మంది అభ్యర్థులు**
**- ఒక నిమిషం ఆలస్యం అయినా అనుమతించేది లేదు**
**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** శనివారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో పరీక్ష పోలీస్ నోడల్ అధికారి, పరీక్ష రీజినల్ కోఆర్డినేటర్, చీఫ్ సూపరిండెంట్లు, బయోమెట్రిక్ అధికారులు, స్పెషల్ అబ్జర్వర్స్, అబ్జర్వర్స్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు మరియు రూట్ ఆఫీసర్లతో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ బయోమెట్రిక్ సిస్టంతో పూర్తి పారదర్శకంగా ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అధునాతన టెక్నాలజీ ఉపయోగించి పరీక్షలు నిర్వహిస్తున్నందున పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకూడదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎస్ఐ ప్రిలిమినరీ రాత పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, జిల్లా కేంద్రంలో 10 సెంటర్లలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని జిల్లా వ్యాప్తంగా 2684 అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరగనుందని పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 144 సెక్షన్ విధిస్తున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలో జిరాక్సు సెంటర్లు మరియు ఇంటర్‌నెట్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకుంటునా న్నమన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, రీజినల్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, సిఐలు సర్వర్, అనిల్ కుమార్, ఎస్ఐలు శ్రీనివాస్, కిరణ్ కుమార్, చీఫ్ సూపరిండెంట్లు, బయోమెట్రిక్ అధికారులు, స్పెషల్ అబ్జర్వరు ్ల, అబ్జర్వర్లు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# పిడుగులు పడేటప్పుడు సురక్షితంగా ఉండేందుకు జాగ్రత్తలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పిడుగులు పడేటప్పుడు సురక్షితంగా ఉండేందుకు తగు జాగ్రత్తలు పాటించాలని జిలా ్ల కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ప్రజలకు సూచించారు. పిడుగు పాటు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటీ రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, సిపిఓ రవీందర్, జిల్లా అధికారులు తదితరులున్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణల నమోదు గడువు ఈనెల 10 వరకు పొడగింపు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణల నమోదు గడువును ఆగస్టు 10వ తేదీ వరకు పొడగించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలను 9100678543కి వాట్సప్‌కు పంపాలని, ఇన్నోవేటర్స్ నుంచి అందుకున్న దరఖాస్తుల నుంచి మొదటి షార్ట్ లిస్ట్ తయారు చేసి, ప్రతి జిల్లా నుంచి ఐదు వరకు ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని, మరిన్ని వివరాలకు ఇన్నోవేటర్ జిల్లా సమన్వయకర్త బి.రవినందన్ రావును 9951504622కు సంప్రదించాలని సూచించారు.